


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 30 అక్టోబర్ 2025

పేజీలు 15





## పాపం పసివాడు...

**చిన్నారిని వదిలి వెళ్లిన కుటుంబ సభ్యులు**

**ఆసుపత్రిలోని ఎస్ఎన్సియులో చిన్నారి**

**సిబ్బంది నిర్లక్ష్యం..**
**వివరాలు లేకుండానే అడ్మిషన్**

అనంతపురం, మేజర్ న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. వారి నిర్లక్ష్యం రోగుల ప్రాణాల మీదకు త్యాగ మరోసారి ఓ చిన్నారి అభాగ్యుడిగా మారిపోయే పరిస్థితి నెలకొంది. అప్పుడే పుట్టిన చిన్నారిని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ప్రసవం అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో ఎస్ ఎన్ సి యు లో వైద్యం అందించే ప్రక్రియను ప్రారంభించారు. అయితే గత రెండు రోజుల నుంచి వారి

03



## కలెక్టర్ సారు కాస్త చూడరాదే!

అమరాపురం మేజర్ న్యూస్

**నిద్రమత్తులో విద్యాశాఖ**
**ఎంఈఓ ఖాళీ కుర్చీకి ఇచ్చిన అర్జీ**

**అమరాపురం విద్యాధికారి కార్యాలయంలో ఘటన**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్థుల బాగోగుల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యార్థులకు మంచి చదువు అందించాలని ఉద్దేశంతో ఉంటే స్థానికంగా ఉన్న మండల విద్యాధికారులు మాత్రం పేద విద్యార్థుల భవిష్యత్తును నీరుగారిచే కార్యక్రమం పెట్టుకున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం నందు ఎంఈఓ ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వివరాల్లోకెళితే

మండల పరిధిలోని పి శివరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఒకే ఉపాధ్యాయుడు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్న 43 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు అనే సమస్యపై విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు వినతి పత్రం ఇవ్వడానికి స్థానిక మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించగా ఉదయం నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు వేచి చూసిన ఇద్దరూ ఎంఈఓ లు విధులు నిర్వహిస్తున్న కూడా చరవాణి కూడా అందుబాటులోకి రాలేనందున నిస్సహాయ స్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఖాళీ కుర్చీకి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ గత నాలుగు నెలల నుండి ఒకే ఉపాధ్యాయుడితో 43 మందికి విద్యాబోధన చేస్తున్న సమస్యపై ఎంఈఓ దృష్టికి

మిగతా 4లో

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి..

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.. ఎస్పీ జగదీష్..**

04





## ఎర్రమట్టి మాఫియాలో అందరూ భాగస్వాములేనా..?

**వాటర్ షెడ్ పనులలో అవినీతి కంపు..?**

**వాటర్ షెడ్ పనులలో కంచె చేను మేస్తున్న వైనం...!**

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలంలో జరుగుతున్న వాటర్ షెడ్ పనులలో అవినీతి కంపు కొడుతోంది. మండలంలో వెస్ట్ నరసాపురం,ఆకులేడు పంచాయతీలలో వాటర్ షెడ్ పనులు కొనసాగిస్తున్నారు. ఈ వాటర్ షెడ్ పనులలో కొంతమంది అధికారులు,నాయకులు అందరూ కలిసి అవినీతికి పాల్పడుతున్నారు. వీటిని నిజం చేస్తూ గత కొద్దిరోజుల నుండి ఒక ఆడియో,వీడియో,ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు వాటర్ షెడ్ అధికారులు కలిసి చేయని పనులకు, చేసిన పనులకు బిల్లులు చేసుకుంటూ మీకింతా, మాకింత అని భాగాలు వేసుకుంటూ భారీ అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. మరి ముఖ్యంగా వాటర్ షెడ్ అధికారులు పనులలో భాగంగా పనిలో పని అన్నట్లు కొండ ప్రాంతంలో

మిగతా 2లో




## నేడు ఎంపీపీపై అవి'శ్వాస'ం నెగ్గేనా...!

**వైసీపీలో దాగుడుమూతలు..?**

**టిడిపిలో కాస్త కల"వరం".**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్

ఇంటి దొంగను ఈశ్వరుడైన కనిపెట్టలేడు అంటే ఇదేనేమో. వివరాల్లోకెళితే.. బుక్కరాయసముద్రం ఎంపీపీ అవిశ్వాస తీర్మానంలో హై టెన్షన్ మొదలైంది. వైసీపీ ఎంపీటీసీలలో 13 మందిలో ఒక్క ఎంపీటీసీని సొంత పార్టీ నేతలే జంప్ చేయించారని వైసీపీ నాయకుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి..

03




## ట్రెజరీ నియంత!

- అధికారం అండగా... ఆకాశమే హద్దుగా బెదిరింపులు
- యూనియన్ అధ్యక్షుడునంటూ విధులకు నిత్యం డుమ్మా
- ఆ శాఖలో నిత్యం రాజకీయ పెత్తనం
- ఆయన చేతిలో డూ డూ భసవన్నలుగా మారిన - ఉమ్మడి అనంత జిల్లా ట్రెజరీ ఏటీవోలు సిబ్బంది
- ప్రభుత్వం మారడంతో హద్దు లేకుండాపోతున్న ఆయన ఆగడాలు
- ధర్మవరం ట్రెజరీ కార్యాలయంలో ఓ నియంత ఉద్యోగి తీరిది.

అధికారం నాది.. అందులోనూ యూనియన్‌కు జిల్లా అధ్యక్షుడను.. నాకు అడ్డు చెప్పేది ఎవరు... నేను చెప్పిందే జరగాలి.. నాతో పెట్టుకుని బతికే దమ్ము ధైర్యం ఎవరికి ఉంది... తాను డ్యూటీకి రాకపోయినా ప్రశ్నించే ధైర్యం ఎవరికీ లేదు... అంతెందుకు ఉమ్మడి జిల్లాలోని మా శాఖ అధికారులు సిబ్బందికి కూడా తాను చెప్పిందే వేదం.. తనకు వ్యతిరేకంగా ఎవరైనా తోక జాడిస్తే వారికి 'శంకర' గిరి మాన్యాలు తప్పవు.. ఇలా ధర్మవరం ట్రెజరీలో పనిచేస్తున్న ఓ నియంత ఆగడాలు..

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్

02



ట్రెజరీ కార్యాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీ

## పోలీసుల విధులు, ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన

### వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు!!



అనంతపురం, క్రైమ్ మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లా ఎస్పీ. జగదీష్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతపురం వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీసుల విధులు, వారు వినియోగించే ఆయుధాలు, పరికరాల పనితీరుపై వివరాలు తెలియజేశారు. రిసెప్షన్ సెంటర్లు, ఎస్హెచ్ఓ కార్యాలయం, వీహెచ్‌ఎఫ్ సెట్స్, డయల్ 100/112 సేవల విధానం, రికార్డుల నిర్వహణతో పాటు వివిధ రకాల తుపాకుల వినియోగం గురించి విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే పోలీసు వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవడం భవిష్యత్తులో సమాజ సేవాభావాన్ని పెంపొందిస్తుందని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోలీసుల సూచనలు ఆసక్తిగా ఆలకించారు. పోలీసు సిబ్బంది చేసిన స్ఫూర్తిదాయక వివరణలు విద్యార్థుల్లో చైతన్యం నింపాయి.

## సేవ మనోభావాన్ని అలవర్చుకుందాం పర్యావరణాన్ని కాపాడుకుందాం : ప్రిన్సిపాల్ టి విజయలక్ష్మి



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: సేవా మనోభావాన్ని అలవర్చుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాయదుర్గం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మూడో రోజులో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతనే కాపాడుకోవాలని రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని పర్యావరణాన్ని కాపాడుకుని కాలుష్యం లేని వాతావరణాన్ని భావితరానికి అందించాలని ఆమె విద్యార్థులకు పలికారు అనంతరం 74 ఉడేగోళం నందు మద్దానేశ్వర స్వామి దేవాలయం ముఖ ద్వారం నుండి జెడ్పి హైస్కూల్ వరకు రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి దారిని విస్తీర్ణం చేశారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి నరేష్ చరిత్ర అధ్యాపకులు, కామర్స్ అధ్యాపకులు శ్రీనివాసులు, పౌరశాస్త్రధ్యాపకులు వెంకటేశులు, ఎన్ఎస్ఎస్ పిఓ ఓబులేష్ పాల్గొన్నారు.

# నిత్య పెళ్లికొడుకు..

### మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న ప్రబుద్ధుడు

### ఇప్పటికే రెండు పెళ్లిళ్లు.....

### అనంతలో తీవ్ర కలకలం

అనంతపురం లీగల్, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రస్తుతం నిత్య పెళ్లి కొడుకుల హవా కొనసాగుతోంది. మాయ మాటలు చెప్పడం మభ్యపెట్టడం అమాయకులైన వారి జీవితాలను నాశనం చేసే కేటుగాళ్లు జిల్లాలో అధికమయ్యారు. ప్రధానంగా ఓ ప్రబుద్ధుడు 40 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన అతను ఇప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకుని నిత్య పెళ్లికొడుకు అవతారాన్ని ఎత్తాడు. అవి చాలదన్నట్లు మరో పదహైదేళ్ల మైనర్ బాలికను వివాహం చేసుకున్నాడని పెద్ద ఎత్తున అనంతపురంలో చర్చ కొనసాగుతోంది. ఎటు చూసినా ఈ అంశం దుమారంగా మారింది. ఆయా శాఖల అధికారుల నిర్లక్ష్యం ఇలాంటి వారికి ఎంతో తోడ్పాటును అందిస్తోంది. సంబంధిత అధికారులు తమ మొద్దు నిద్రను వీడకపోతే మరింతగా ఇలాంటి కేటుగాళ్లు చెలరేగిపోయే ప్రమాదం ఉంది. వీరికి అడ్డుకట్ట వేసి ఇలాంటి కేటుగాళ్ల భరతం పట్టాలని మేజర్ న్యూస్ ప్రత్యేక కథనాలను ప్రచురించేందుకు సిద్ధమైంది. దీనికి అనుగుణంగా మరో కథనాన్ని ప్రచురిస్తాం.

## ఆవుల జాతరలో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొడగట్ట గ్రామంలో జరిగిన ఆవుల జాతరలో మాజీ ఎంపీ కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో తలారి రంగయ్య స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తలారి రంగయ్యకు ఆలయ కమిటీ పూజారి పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణ, రూరల్, శెట్టూరు కన్వీనర్లు సుధీర్, గోళ్ల సూరి, ఎమ్మెస్ రాయుడు, దుడుగడ్డ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమట్టి మాఫియాలో అందరూ భాగస్వాములేనా..?

▸ మొదటి పేజీ తరువాయి

జెసిబిలు పెట్టి ఎర్రమట్టి టిప్పర్ల ద్వారా ఒక్కో టిప్పర్ 4వేల నుంచి 5 వేల వరకు అమ్ముకుంటున్నారు. వాటర్ షెడ్ పనులలో భాగంగా గుంతలు తవ్వుతూ తవ్వినా వాటికి తవ్వని గుంతలకు కూడా తప్పుడు పనులు నమోదు చేస్తూ నిధులు పక్కదావ పట్టిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత శాఖ అధికారులు మౌనం పాటిస్తున్నారు. దీంతో ఎర్రమట్టి సరఫరా అవుతున్న గ్రామాల రైతులు ఆ శాఖ అధికారులు కూడా ఏమైనా ముడుపులు అందుతున్నాయా లేకపోతే ఎందుకు మౌనంగా ఉన్నారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా శింగనమల మండలంలో వాటర్ షెడ్ పనులలో మరీ ముఖ్యంగా కొండ ప్రాంతాలను పిండి చేస్తూ ఎర్రమట్టి అక్రమ రవాణా అవుతున్న అటు ప్రజా ప్రతినిధులు గాని ఇటు అధికారులు కానీ కనీసం జిల్లా అధికారులు కానీ మైనింగ్ శాఖ అధికారులు కానీ రెవిన్యూ శాఖ అధికారులు కానీ ఎవరు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని మండల ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఏదైనా అవసరం వుండి ఇంటి ముందరకు గానీ రైతులకు అవసరం వుండి పంట పొలాలకు కానీ ఒక ట్రిప్పు తోలుకోవాలంటే సవాలక్ష అడ్డంకులు చెప్పే ఆ అధికారులు అంత అవినీతి ఇంత ఎర్రమట్టి అక్రమ రవాణా జరుగుతుంటే అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. కనీసం ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులైనా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.



## ట్రెజరీ నియంత!!

▸ మొదటి పేజీ తరువాయి

అధికార బలముతో ఆ శాఖను శాసించడమే కాదు ఆయన అనుమతి లేకపోయినా ఓం నమో బోలో ‘ శంకరా’ అంటూ శరణు కోరకపోయినా ట్రెజరీ బిల్లులు సైతం అటకే పరిస్థితి ఏర్పడుతుండడం చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా బ్రిటిష్ పాలనలో ఉన్నామన్న సందేహం కలుగక మానదు. అంతేకాదు ఆయన ఏనాడు డ్యూటీకి వెళ్ళడు... ట్రెజరీ కార్యాలయంలో ఆయన కూర్చునే కుర్చీ నిత్యం ఖాళీగానే దర్శనమిస్తుంటుంది. అప్పుడప్పుడు అత్తారింటికి వెళ్లినట్లు చుట్టపు చూపుగా కార్యాలయానికి వెళుతుంటారు.. ఈయన ఉద్యోగం పెద్దది కాకపోయినా ట్రెజరీ కార్యాలయానికి వెళ్ళాడు అంటే ఉద్యోగంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ లేసి సెల్యూట్ కొట్టాల్సిందే.... ఇది ధర్మవరం ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ యూనియన్ అధ్యక్షుడి అధికార దర్పం.

### అధికారం అండగా... అంతా తన గుప్పెట్లోకి...

అధికారం మారడంతో ఈయన అధికార దర్పానికి హద్దు పద్దు లేకుండా పోతున్నదన్న విమర్శలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అటు రాజకీయ వర్గాలను ఇటు ఆ శాఖ వర్గాల ద్వారా స్పష్ట మౌతోంది. మహాకూటమి ప్రభుత్వాన్ని తమ సొంతం అన్నట్లు విర్రవీగిపోతూ అరాచక పర్వాలకు తెరలేపినట్లు తెలుస్తోంది.

### నిత్యం విధులకు డుమ్మా..

ట్రెజరీ శాఖలు తన కర్ర పెత్తనాన్ని సాగిస్తూ ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎదిగిన ఆ నియంత విధులకు సైతం డుమ్మా కొడుతూ పైశాచిక ఆనందం పొందే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నియంత విధులకు హాజరైన కాకపోయినా ప్రశ్నించేవారు లేకపోవడంతో ఆయన ఆడింది ఆట పాడింది పాటగా తయారయ్యాడన్న భావన ప్రతి ఒక్కరిలో ఏర్పడింది. అని శాఖలోనూ స్వతంత్ర భావాలు ఉన్న ఈ శాఖలో మాత్రం ఈ నియంత భావనలోనే ప్రతి ఒక్కరు నడవాల్సిన దుస్థితి ఏర్పడం పలువురిని ఆందోళనకు గురిచేస్తున్నది. దొడ్డిదారిన అధ్యక్షుడిగా ఎన్నికైన ఈ నియంతకు యూనియన్‌కు ఎన్నికలు నిర్వహిస్తే తమకు డిపాజిట్లు కూడా రావన్నది జగమెరిగిన సత్యం. అందుకు అధికారాన్ని వాడుకొని బెదిరింపులు గురి చేస్తూ మరెవరిని పోటీకి రానీయకుండా ఏకగ్రీవం చేసుకున్నట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. అందుకే ఏనాడు కూడా ఆ శాఖ వైపు కన్నెత్తి చూడకపోయినా నెల వచ్చిందంటే జీతం మాత్రం మొహమాటం లేకుండా అందుకునే పరిస్థితి ఉంటుంది. నిత్యం విధులకు డుమ్మా కొడుతున్న పై అధికారులు సైతం ఆ నియంతను ప్రశ్నించే సాహసం చేయకపోవడం విచారకరం.

### ఆ నియంత చేతిలో ఉన్నతాధికారులు దూ దూ బసవన్నలే..

తన అధికార బలంతో ట్రెజరీ ఉమ్మడి జిల్లాను తన గుప్పెట్లో పెట్టుకొని ఉన్నతాధికారులను సైతం గడగడలాడించే పరిస్థితి ఇక్కడ ఏర్పడింది. ట్రెజరీ కార్యాలయంలో ఏ పని జరగాలన్న ఉన్నతాధికారులు కూడా ఈ నియంత అనుమతి తీసుకోందీ ఫైల్ కదపరున్నది నిత్య కృత్యంగా మారుతోంది. దీంతో ఉన్నతాధికారులు కూడా ఆయన చేతిలో దూ దూ బసవన్నలుగా మారిపోయారు అన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. దీంతో ఈయన ఎక్కడ ఉన్నా అధికారాన్ని చాలా ఇష్టా రాజకీయ పెత్తనానికి సైతం తెరలేపారన్న విమర్శలు లేకపోలేదు.

### గత ప్రభుత్వంలో బదిలీ వేటు....

ధర్మవరం ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఈ నియంత ఆగడాలు, బెదిరింపులు ఎక్కువ వస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో అప్పుడు ప్రజాప్రతినిధి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బదిలీ వేటు వేయించినట్లు వైసీపీ నాయకులు పేర్కొంటున్నారు. దీంతో చేసేదిలేక బదిలీపై వెళ్లిన ఆ ఉద్యోగి బెల్లం కొట్టిన రాయిలా పనిచేసేవాడని తెలిసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో కూటమిలోని మన పార్టీ ముఖ్య నాయకుని ఆశీస్సులతో తిరిగి ధర్మవరం కార్యాలయానికి బదిలీపై వచ్చి తమ హవాను కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వానికి అప్రతిష్ట పాలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. కూటమి ప్రభుత్వ ప్రధాన నాయకులు కలుగ చేసుకుని ఇటువంటి అరాచక వాదులకు ముక్కు తాడు లేకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి..

### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.. ఎస్పీ జగదీష్..



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పరిరక్షణ / అత్యాచారం నిరోధక చట్టం జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ దగ్గుపాటి ప్రసాద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి నిజమైన బాధితులకు న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటికలను ఏర్పాటు చేసేందుకోసం సర్వే చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి ఎన్ని ఎఫ్ఐఆర్ లు అయ్యాయి, ఎన్ని ఛార్జ్ షీట్లు దాఖలు చేశారు, ఎన్ని ట్రైల్ లో ఉన్నాయి అనే వివరాలు పూర్తిస్థాయిలో తెలపాలన్నారు. పీజీఆర్ఎస్ కి వస్తున్న ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఉద్యోగాల నియామకాల్లో ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా చట్టం ప్రకారం అమలు చేయాలన్నారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో దృష్టికి వచ్చిన సమస్యలకు సంబంధించి పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. 2019 నుంచి 24 వరకు నమోదైన కేసుల్లో ఛార్జ్ షీటు తొందరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చాటిన లక్కుంపల్లి పాఠశాల విద్యార్థులు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని గుత్తి అనంతపురం సమీపంలో ఉన్న మాసినేని పాఠశాల ఆవరణంలో మంగళవారం జరిగిన పాఠశాల క్రీడల్లో లక్కుంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. అండర్ 14 అండర్ 17 కబడ్డీ, షాట్ పుట్, బిజం ప్,పరుగు, లాంగ్ జంప్, డిస్క్ త్రో వంటి క్రీడల్లో సత్తా బాలుర బాలికల విభాగంలో 16 బంగారు పతకాలతో పాటు నాలుగు వెండి, మూడు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాచలం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పథ పతకాలు సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు కృప కిరణ్ పలువురు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

# పాపం పసివాడు...

▸▸ మొదటి పేజీ తరువాయి

కుటుంబ సభ్యులు ఎలాంటి రెస్పాన్స్ అందించకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బందికి అనుమానం కలిగింది. అసలే నిర్లక్ష్యానికి అండదండలుగా వ్యవహరించే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బంది వారి ఉన్నతాధికారుల దౌర్భాగ్యమైన విధానాలతో ఎన్నోసార్లు హెచ్చరించిన వారికి మాత్రం ఎలాంటి మార్పు లేని అత్యంత దౌర్భాగ్యమైన సిబ్బంది ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ఉన్నారు. ఇంగిత జ్ఞానాన్ని కూడా మరిచిపోయి వారికి వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ....... ఈ నిర్లక్ష్యపు జబ్బు ఎప్పుడు పోతుందో అని 1000 కన్నులతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే అనేకమంది కోరుకుంటున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే అత్యంత దయనీయమైన దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతున్న పట్టించుకోకపోవడంతో వీరి ఆటలు కోటలుగా మారాయి. ఆసుపత్రిలో చేర్చే సమయంలో పూర్తి నివేదికలు ఆధార్ వారి ఫోన్ నెంబర్ ఇతర అంశాలను నిశితంగా పరిశీలించి నమోదు చేసుకోవాల్సిన సిబ్బంది పూర్తి నిర్లక్ష్యంతో వారి వివరాలను నమోదు చేయకుండా ఇస్తానుసారంగా వ్యవహరించారు. దీంతో ప్రస్తుతం ఆ చిన్నారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. చిన్నారికి సంబంధించి వారి తల్లి ఆధార్ను నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేశారు. కేవలం మ్యాన్యువల్ ఆధారంగా ఒపీని అందించారు. అడ్మిషన్ చేసుకునే సమయంలో కూడా ఎలాంటి నివేదికలు నమోదు చేసుకోలేదు.

దీంతో ప్రస్తుతం వారు అందించిన ఫోన్ నెంబర్ తప్పుది కాగా, రెండు రోజుల నుంచి సంబంధిత సిబ్బంది తర్జనభర్జన పడుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి పరిస్థితి నెలకొందని తీవ్రమైన ఆరోప ణలు చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సిబ్బంది కారణంగా గతంలో మృతి చెందిన వారికి నివేదికలు అందించకపోవడం, డిస్చార్జ్ ఇంటికి వెళ్ళిన వ్యక్తి మృతి చెందినట్లుగా నివేదికలు అందించడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేయడంతో పరిస్థితి రోజురోజుకు మరింతగా దిగజారి పోతోంది. యధారాజ తథా ప్రజా అన్న వారి వ్యవహారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా వారి నిర్లక్ష్య ధోరణిని మానుకోవాలని హితవు పలుకుతున్నారు.

# నేడు ఎంపీపీపై అవి'శ్వాస'ం నెగ్గేనా..!

▸▸ మొదటి పేజీ తరువాయి

మొన్నటివరకు "మేమంతా సపోర్ట్ చేస్తున్నాం" అని చెప్పిన వారు.. ఒక్కసారిగా ఒక ఎంపీటీసీ కనిపించకుండా పోవడం వెనుక అంతర్యమేమిటి..? వైసీపీ లోనే కొందరు నాయకులు బుక్కరాయసముద్రం పరిధిలోని ఎంపీటీసీని పంపించారని గత ఐదు రోజులుగా చర్చనీయాంశంగా మారింది"మనం గెలుస్తాం" అని చెప్పిన నాయకులే ఆ ఎంపీటీసీని జంప్ చేయించారని వినికిడి మండలంలో గట్టిగా వినిపిస్తోంది.వైసీపీ లో అసలు ఏమి జరుగుతోంది?

వెనుక ఉండి వెన్నుపోటు పొడుస్తున్న నాయకులు ఎవరు?రేపు జరగనున్న ఎంపీపీ అవిశ్వాస తీర్మానంలో వైసీపీ నెగ్గుతుందా?మరోవైపు టిడిపిలో కూడా కలవరం మొదలైందట.

టిడిపి ఎంపీటీసీలు కొందరు సపోర్ట్ చేయరని మండల వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

రేపు జరగనున్న ఎంపీపీ అవిశ్వాస తీర్మానంలో టిడిపికి బలం తక్కువే.ఎంపీపీ అవిశ్వాస తీర్మానంలో టిడిపి గెలుస్తుందా? లేక వైసీపీ విజయం సాధిస్తుందా? సున్నితంగా సెట్ చేసారా...!

అధికార టిడిపి పార్టీ ఎంపీపీ సునీతకు బలం చేకూర్చడంలో హడావిడి లేకుండానే సున్నితంగా సెట్ చేశారా... అంటే అవుననే అంటున్నారు... రాజకీయ విశ్లేషకులు... వైసిపి ఎంపిటిసిల బలం ఉన్నప్పటికీ అధికార పార్టీ ముందు నిలవలేకపోయిందా...? దీనంతటికీ కారణం వైసీపీ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు అని చెప్పుకోవచ్చా.. కనీసం 13 మంది ఎంపీటీసీలు హాజరైతేనే అవిశ్వాసం -అవిశ్వాసం తీర్మానం పెట్టాలంటే ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994. సెక్షన్ 153 ప్రకారం 2/3.. టిడిపి, వైసిపి పార్టీలకు సంబంధించిన కనీసం 13 మంది ఎంపీటీసీలు హాజరు కావాలి. అయితే 13 మంది వైసీపీ ఎంపీటీసీలు ఉన్నప్పటికీ ఒక ఎంపీటీసీ హాజరు అనుమానంగానే ఉంది. అయితే ప్రస్తుత ఎంపీపీ తో కలిసి ఆరుగురికి చేరిన టిడిపి ఎంపీటీసీలు... అవిశ్వాస తీర్మానానికి హాజరవుతారా.... లేక డుమ్మా కొడతారా.. అనేదానిపై టిడిపిలో కూడా కలవర పెడుతోంది. బలబలగాల సంగతి నేటితో తేట తెల్లం కానుంది.

## ఎస్వి కళాశాలలో ఎస్కేయూ అనుబంధ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : యస్వీ డిగ్రీ అండ్ పిజి కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 31, నవంబర్ 2 తేదీలలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ అంతర్ కళాశాలల గ్రూప్ -ఎ పోటీలు వాలీబాల్,సాఫ్ట్ బాల్,చెస్, బాల్ బాడ్మింటన్ నిర్వహించనున్నట్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఎస్వి డిగ్రీ అండ్ పిజి కళాశాలలోనే ఈ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను ఎస్కేయూ జట్టుకు ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఎస్కేయూ అనుబంధ కళాశాలల విద్యార్థులు తమ జట్టు పూర్తి వివరాలను కళాశాల వ్యాయమ అధ్యాపకులు యమ్.శ్రీనివాసులు నాయక్ తో నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్అ,డ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్ , వ్యాయమ అధ్యాపకులు యమ్.శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నీలకంఠేశ్వర అలంకరణలో దర్శనమిచ్చిన బుగ్గ రామలింగేశ్వరుడు



తాడిపత్రి, మేజర్ న్యూస్: నీలకంఠేశ్వర అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామి వారి అర్చకులు తెల్లవారుజాము నుంచి అభిషేకాలు,అర్చనలుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక ఉత్సవాల్లో ఎనిమిదో రోజు బుధవారం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని స్త్రీ శక్తి సహిత నీలకంఠీశ్వర అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించండి - ఎమ్మెల్యే అమిలినేని, ఎంపీ బీకే



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం భక్త కనకదాసు జయంతిని నవంబర్ నెల 8న అధికారికంగా నిర్వహిస్తోందని అదే రోజున అధికారికంగా కళ్యాణదుర్గం నిర్వహించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్ ని కోరిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కురుబ సంఘం నాయకులతో కలసి కోరారు. కళ్యాణదుర్గం కేంద్రంలో భక్త కనకదాసు విగ్రహం కూడా అదే రోజున ప్రారంభించి, కనకదాసు సర్కిల్ గా నామకరణం చేయనున్నామని కావున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చూడాలని కోరారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ తప్పకుండా ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు లెటర్ రాసి కళ్యాణదుర్గంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని తెలిపారన్నారు.

## కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్ తొలగింపు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్‌కుమార్ ను పదవి నుండి తొలగిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విధి విరుద్ధంగా ప్రవర్తించడం, చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించకపోవడం వంటి కారణాలతో ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి (జి) శాఖ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నం.1194, ప్రకారం చైర్‌పర్సన్‌గా రాజ్‌కుమార్ రెండు నెలల వ్యవధిలో రెండు కౌన్సిల్ సమావేశాలను జరపాల్సి ఉన్నా నిర్వహించలేదని, 2024 నవంబర్, డిసెంబర్ నెలల్లోను, 2025 ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లోను కౌన్సిల్ సమావేశాలు జరగలేదని ప్రభుత్వం గుర్తించింది. కౌన్సిల్ సభ్యుల మూడో వంతు అభ్యర్థించిన ప్రత్యేక సమావేశాన్ని కూడా ఆయన ఏర్పాటు చేయలేదని ఉత్తర్వులో పేర్కొంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 22న ప్రభుత్వంచే షోకాజ్ నోటీసు జారీచేయగా, ఆయన 15 రోజుల్లో వివరణ ఇవ్వకపోవడంతో, అందుబాటులో ఉన్న ఆధారాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 60(1) ప్రకారం ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని వినియోగించి, చైర్‌పర్సన్ రాజ్‌కుమార్‌ను పదవి నుండి తొలగిస్తున్నట్లు ఉత్తర్వులో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సురేష్ కుమార్ తెలిపారు.

## ఏఎఫ్ ఎకాలజీ సంస్థ ఆధ్వర్యంలో "ప్రకృతి వ్యవసాయం మేలు.. రసాయన ఎరువులు వద్దు" కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ఎకాలజీ ఆఫీస్ నందు ఏఎఫ్ ఎకాలజీ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరము అధికారులు మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడితే భూమి సారవంతం కోల్పోయి నిస్సారంగా మారిపోతాయన్నారు. ఏఎఫ్ ఏకాలేజీ సంస్థ వారు మండలంలోని 30 గ్రామాలలో అన్ని రకాల కూరగాయ విత్తనాలు, నవధాన్యాలు ఉచితంగా రైతులకి ఇచ్చి ఈ పంటల్లో ప్రకృతి వ్యవసాయం చేయడం మొదలు పెట్టడం జరిగింది. చాలామంది రైతులు భూములు చాలా సారవంతంగా అన్ని రకాల పంటలు యొక్క చిరుధానాలు తిండి గింజలు వాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ డి ఎల్ కోఆర్డినేటర్ రుద్రయ్య, వీరభద్ర రెడ్డి, భాస్కర్ బాబు, ప్రకృతి వ్యవసాయ రైతులు రామచంద్రప్ప, బసవరాజు, తిప్పక్క, సంజీవరెడ్డి, సుమలత, శివమ్మ లీడర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్విజ్ పోటీలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థి అభిజ్ఞ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయి పోటీలు స్థానిక పాఠశాలలో ఐదు మండలాల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో డిప్యూటీ విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. వక్తృత్వ వ్యాసరచన పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గెలుపొందిన ఆరుగురు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ పోటీల్లో కళ్యాణదుర్గం బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న టీ అభిజ్ఞ ప్రథమ స్థానాన్ని పొందింది. ఈ అమ్మాయి ఈ నవంబర్ 26వ తేదీ పార్వతిలో జరుగు మాకు అసెంబ్లీ స్థానంలో పాల్గొనే అవకాశం పొందింది. ఈ అమ్మాయిని ఐదు మండలాల విద్యాశాఖ అధికారులు, అనంతపురం డిప్యూటీ విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావులు అభినందించారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అప్పాచి పాళ్యంలో వాల్మీకి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి రంగురంగుల పూలతో అలంకరించిన వాల్మీకి చిత్రపటంతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు సురేష్, వార్డ్ నెంబర్ రాజన్న, భాస్కర్, రఘునాథ్, శీన, రామయ్య, శివానంద, ఓబన్న, చంద్రన్న,లక్షణమూర్తి,జయరాములు అనేకమంది వాల్మీకులు పాల్గొన్నారు.

## కొత్తూరు ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

### ఎమ్మెల్యే దృష్టికి నీళ్లు రావని చెప్పారు... 24 గంటలు కూడా గడవక ముందే నీటిని వదిలారు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలో మీని కొత్తూరు గ్రామంలోని మంగళవారం జుంజప్ప స్వామిని దర్శించుకుని స్థానిక సీనియర్ నాయకులతో కలసి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే అమిలినేని కి పలువురు మహిళలు శ్రీరామిరెడ్డి నీళ్లు రావటం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి 24 గంటలు కూడా గడవకముందే శ్రీరామిరెడ్డి నీటిని వదిలేలా చేశారు. దీంతో గ్రామస్థులు ఎమ్మెల్యే అమిలినేనికి కృతజ్ఞతలు తెలిపారు.

## గంగవరంలో శ్రమదానంతో రోడ్డు నిర్మించుకున్న రైతులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని గంగవరం గ్రామంలో కృష్ణ నగర్ కాలనీ వాసులు, రైతులు సొంత ఖర్చులతో ట్రాక్టర్ తో ఎర్రమట్టి తోలించుకుని గుంతులలో వర్షపు నీరు నిలువ లేకుండా రైతుల శ్రమదానంతో విద్యుత్ సబ్ స్టేషన్ నుండి కృష్ణా నగర్ కాలనీ వరకు మట్టి రోడ్డును నిర్మించుకున్నారు.




## ఓటిపి ఆధారంగానే రైతులకు ఎరువులు విక్రయించాలి

**- నిబంధనలకు అధిక్రమించిన డీలర్లపై చర్యలు**

**- జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఎరువుల దుకాణాల డీలర్లు, నిర్వాహకులు రైతులకు ఓటిపి ఆధారంగానే ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారిని యూ. ఉమామహేశ్వరమ్మ సూచించారు. బుధవారం నగరంలోని కృషి భవన్లో ఫర్టిలైజర్ డీలర్స్ , రైతు సేవా కేంద్ర సిబ్బందికి కొత్తగా మారిన డిబిటి ఆప్షన్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ హాజరై మాట్లాడుతూ డి.బి.టి లో కొత్తగా మార్పులు వచ్చాయని, ప్రతి ఒక్క డీలరు కచ్చితంగా ఓటిపి ద్వారా మాత్రమే రైతులు సాగు చేసిన పంటకు కావలసిన సబ్సిడీ ఎరువులను మాత్రమే ఇవాళ అన్నారు. ఎక్కువ మోతాదులో ఒక ఆధార్ పైన ఇవ్వడానికి ఆస్కారం లేదని, ప్రతి డీలరు కచ్చితంగా ఆధార్ , ఓటిపి ఆధారంగానే మాత్రమే ఎరువులను విక్రయించవలసి ఉంటుందని తెలిపారు. ప్రతి డీలర్ ఎరువులు విక్రయించేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, లేనిచో చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.ఎం.అల్తాఫ్ అలీఖాన్, మండల వ్యవసాయ అధికారి ఎ.వెంకటకుమార్ , డీలర్లు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అహుడ కార్యాలయంలో గ్రీవెన్స్...

### అహుడ చైర్మన్ టీసీ వరుణ్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం హిందూపురం అర్బన్ అథారిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు అహుడ చైర్మన్ టి సి వరుణ్ తెలిపారు. లేఔట్లకు సంబంధించిన అనుమతులు, ఇతరత్రా సమస్యలు ఉన్నవారు అర్జీలు సమర్పిస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అహుడ చైర్మన్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో జరిగే గ్రీవెన్స్ కార్యక్రమంలో అహుడ కార్యాలయ ముఖ్య అధికారులు పాల్గొననున్నారు.


## నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి కసాపురం గ్రామం నందు ప్రసిద్ధి గాంచిన నెట్టికంటి ఆంజనేయస్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బుధవారం జరిగే శ్రీ హనుమాన్ మహాశోభయాత్ర సందర్భంగా ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఆలయ కమిటీ ఈవో మరియు గ్రామ ప్రజలు సహకారంతో శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవాలయమును ఎంతో శోభనీయంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో నేను కూడా ఒక భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం భక్తులు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కలెక్టర్ సారు కాస్త చూడరాదే!



▸▸ మొదటి పేజీ తరువాయి

తీసుకువచ్చిన నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారని అందుచేతనే కార్యాలయం కు వచ్చినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చరవాణి ద్వారా ఎంఈఓ 1 సత్యనారాయణ "నేటి దినపత్రిక సూర్య " ప్రతినిధితో ఇలా మాట్లాడారు నేను సొంత పనిమీద అనంతపురం వెళ్లాను అక్కడే ఉన్న ఎంఈఓ 2 బి వెంకటరమణ నాయక్ ను సంప్రదించండి అంటే అతను చరవాణి ద్వారా సంప్రదిస్తే స్పందన కరువు. ఈ విషయం పై ఆరా తీయగా సాక్షాత్తు జిల్లా విద్యాధికారి కృష్ణయ్య ఆదేశాలను కూడా పాటించకుండా ఉంటారని గత నెలలో ఇదే మండలానికి చెందిన కొర్రేవు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు కులవివక్షతో మధ్యాహ్న భోజనం వార్త ప్రచురితం అయిన ఘటనలో కూడా ఎలాంటి స్పందన లేకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని సాక్షాత్తు డిఇఓ ఫోన్ కూడా తీయకుండా ఉంటారనే ఆయన తెలిపారు. ఇదంతా ఒక ఎత్తు అయితే ప్రైవేట్ పాఠశాలల బస్సులలో విద్యార్థులను పరిమితికి మించి ఎక్కించడం, కొన్ని ప్రైవేట్ స్కూళ్లలో అయితే హెల్త్ వర్కర్ లేకపోవడం, ఫైర్ ప్రమాదాల నివారణ చేసే వర్కర్స్ ఉండరు, ఎన్నో కండిషన్స్ లేని బస్సులు నడుపుతూ విద్యాధికారులకు ఏమైనా మామూళ్లతో సరిపెడుతున్నారా అనే అనుమానం కూడా వ్యక్తమవుతుందనే విషయం కళ్ళకు కట్టినట్టు కనపడుస్తోంది. కనీసం మంచి చదువులు చదువుకున్న ఉపాధ్యాయులు ఉండరు, మంచి విద్యను అందించే అధ్యాపకులే కరువైనారు ఇవన్నీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇది ఏమైనాప్పటికీ అమరాపురం మండల విద్యాధికారుల పనితీరుపై వివరణ కోరి తగిన చర్యలు తీసుకొని, నిరంతరం పేద ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తు కోసం తీర్చి తీద్దాల్సిన బాధ్యత కలిగిన అధికారులను నియమించాలని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల తల్లిదండ్రులు మరియు ప్రజలు కోరుతున్నారు. పి శివరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రంగనాథ, శివకుమార్, పాతప్ప, లక్ష్మీ, సువర్ణ, జ్యోతి, యశోదమ్మ, మంజమ్మ, పార్వతమ్మ, నిర్మల, సన్నింగప్ప, పుట్నర్సమ్మ, సరోజమ్మ, లక్ష్మజి, హనుమక్క, శివమ్మ, గంగమ్మ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం...

**వివిధ సమస్యలను ప్రస్తావించిన కార్పొరేటర్లు...**

**దీటైన సమాధానం చెప్పిన ఎమ్మెల్యే..**

**కాంట్రవర్సీ చేస్తే కామ్ గా కూర్చోనన్న అన్న కమీషనర్**

**నకిలీ మద్యం గురించి మీరు మాట్లాడకూడదు.. నకిలీ వైసిపి పేటెంట్.. ఎమ్మెల్యే కౌంటర్ అటాక్..**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్ లో మేయర్ వసీం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశం లో మాటల తూటాలు పేలాయి. వివిధ సమస్యలను కార్పొరేటర్లు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా గుంతల మయమైన రోడ్లు, కుక్కల బెడద, టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్వాకం, దోమల ఫాగింగ్, పారిశుద్ధ్యం, ఇతరత్రా సమస్యలు కౌన్సిల్లో ప్రధాన అంశాలుగా మారాయి.

**కాంట్రవర్సీ చేస్తే కామ్ గా కూర్చోనన్న కమిషనర్..**



కౌన్సిల్ సమావేశంలో వివిధ సమస్యలను ప్రస్తావిస్తున్న నేపథ్యంలో కార్పొరేటర్లు కాంట్రవర్సీ ప్రశ్నలను సంధించగా.. గత రెండు దశాబ్దాలుగా కమిషనర్ గా పనిచేస్తున్న నేను 8 ప్రాంతాల్లో విధులు నిర్వర్తించాను. కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లుల విషయంలో అంత పారదర్శకంగా జరుగుతోంది. మీరు కాంట్రవర్సీ చేస్తే నేను కామ్ గా కూర్చొనని కమిషనర్ బాలస్వామి వైసిపి కార్పొరేటర్లకు సమాధానం ఇచ్చారు.

### దగ్గుపాటి వాగ్ధాటి.. నకిలీ మద్యంపై వైసీపీని ఇరుకునపెట్టిన ఎమ్మెల్యే..

నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో దగ్గుపాటి వాగ్దాటి తో వైసిపి కార్పొరేటర్లకు చుక్కలు చూపించారు. అనంతనగరంలో నకలి మద్యం అంటూ లేవనెత్తిన వైసిపి కార్పొరేటర్లకు.. నకిలీ మద్యం గురించి మీరు మాట్లాడకూడదు. జే బ్రాండ్లతో వేలాది మంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్న వైసీపీ నకిలీకి అసలు సిసలు పేటెంట్ దారు అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతనగరంలో ఎక్కడైనా ఉదయం 6 గంటలకే మద్యం షాపులు తెరిచినట్లు నిరూపిస్తే తానే స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తానని.. అబద్ధపు ఆరోపణలు చేస్తే తిప్పి కొడతామని ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్ తనదైన శైలిలో హెచ్చరించారు.

### టౌన్ ప్లానింగ్ శిరీష రావాల్సిందే.. మేయర్ వసీం..



టౌన్ ప్లానింగ్ అధికారిని శిరీష కౌన్సిల్ సమావేశానికి రావాల్సిందే అని మేయర్ మంకు పట్టు పట్టడంతో.. కలగజేసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ టౌన్ ప్లానింగ్ అధికారిగా కొత్తగా వచ్చిన మహిళ సమావేశానికి హాజరయ్యారు. విధుల్లో ఉన్న ఉద్యోగి సమావేశానికి వస్తారు కానీ.. బదిలీ అయిన అధికారి రావాలని మేయర్ అడగడం ఆయన పరిపక్వతకు నిదర్శనం అంటూ ఎమ్మెల్యే ఇచ్చిన కౌంటర్ అటాక్ వైసిపి కార్పొరేటర్లకు మింగుడు పడని వెలక్కాయగా మారింది. ఒక్కసారిగా ఎమ్మెల్యే ను చుట్టుముట్టే ప్రయత్నం చేసినప్పటికీ.. దగ్గుపాటి ఏమాత్రం తగ్గకుండా సమాధానాలు చెప్పారు. కాసేపు గందరగోల వాతావరణం నెలకొన్నప్పటికీ పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఆ తర్వాత సమావేశం యధావిధిగా జరిగింది.

**గత ఐదేళ్లలో జరగని పనులను 16 నెలల్లో చేసి చూపించాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి..**

30 ఏళ్లుగా నగరంలో అతిపెద్ద సమస్య అయిన డంపింగ్ యార్డ్ కు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. నవంబర్ 2వతేదికి ఇక్కడ చెత్త తొలగించే ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందని.. కానీ వర్షాల కారణంగా ఆలస్యమైనట్లు చెప్పారు. డిసెంబర్ చివరి నాటికి ఇక్కడ చెత్త కనిపించకుండా చేస్తామన్నారు. అలాగే ఇక్కడ ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పార్కు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు, టాయిలెట్ బాక్స్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. వీటిలో కొన్నింటిని థర్డ్ పార్టీ ద్వారా చేసి.. కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామన్నారు. చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న 80ఫీట్ రోడ్డు, రుద్రంపేట రోడ్లను కూడా వేసినట్లు చెప్పారు. గతంలో అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను కేవలం 16నెలల్లోనే మార్పు తీసుకొచ్చామన్నారు. గతం కన్నా ఎక్కువ వర్షం వచ్చినా.. కాలనీల్లోకి నీరు రాకుండా చేశామన్నారు.

**అనంత నగరం మరింత అభివృద్ధి చెందాలి.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..**

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. నగర జనాభా పెరుగుతోంది. చుట్టుపక్కల పంచాయతీలు నగరంలో కలిసిపోతున్నాయి. నగరం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అన్ని పంచాయతీలు నగరంలో విలీనం అయ్యేలా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.





# పుట్టపర్తి నియోజవర్గంలో వైసీపీకి భారీ షాక్



**వైసీపీ నుంచి 55 కుటుంబాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరిక**

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజవర్గంలోని కొత్త చెరువు మండలంలో సుమారు 55 కుటుంబాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెదేపాలోకి చేరారు. కొత్తచెరువు మండలం కొడవగానిపల్లి గ్రామంలో 31 కుటుంబాలు, వేములేటి పల్లి గ్రామంలో 25 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకొన్నారు. వైసీపీ ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, మా కుటుంబాలకు న్యాయం జరగలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమని భావించి వైసీపీ నుంచి తెదేపాలోకి చేరిన గ్రామవార్డు సభ్యులు గోపాల్, సుబ్బరాయుడుతో పాటు పలువురు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సామాజిక పెన్షన్లు రెట్టింపు పెంచడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ప్రతి మహిళకు అత్యంత ప్రాధాన్యత కల్పించామన్నారు. ప్రజలను ఆర్థికంగా ఎదగడానికి కేంద్రం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం ప్రజలకు గొప్ప వరం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో సుమారు 24 కోట్లతో అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు అంతేకాకుండా పుట్టపర్తి లో శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాలకు పలు అభివృద్ధి పనులు సాగుతున్నాయని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో 87 వేల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఎంతో చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్రంలో మంచి ప్రభుత్వం కొనసాగుతూ గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. వైసీపీని వీడి తెలుగుదేశం లోకి చేరిన ఆ కుటుంబాలకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భావించి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. అన్ని వర్గాలకు సమన్యాయం తెదేపా తోనే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి కుటుంబంలో ఏడాదికి సగటున 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మంచి ప్రభుత్వాన్ని ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆదరించాలని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కొడవగాని పలికి చెందిన మహబూబ్ జాన్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 71250 రూపాయలను, నాగేంద్ర కు రూ.26477 ల ఆర్థిక చెక్కును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారిలో గోపి ఈశ్వరమ్మ నాగన్న రంగా రత్న నగేష్ రంగమ్మ శ్యామల గంగన్న కాంతమ్మ గోపి చిన్న నరసింహులు వరలక్ష్మి నాగన్న సుబ్బమ్మ ఈ గంగన్న వై లక్ష్మమ్మ డి గంగన్న పకీరప్ప చెక్కిరన్న మిద్దె బాబయ్య సుభాషిని లక్ష్మీనరసమ్మ రామంజి బావయ్య తోపాటు పలువురు తెదేపాలోకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు, కొడవగాని పల్లి శివ ,బండ్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తలమర్ల లో డీలర్ బాలకృష్ణారెడ్డి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి పూర్వీకులైన బంధువులు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తలమర్ల సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రమేష్ ,తలమర్ల కొడవగానిపల్లి వేములేటి పల్లి గ్రామాలు చెందిన టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** గత రెండు రోజుల నుంచి ఓడిచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు కలిసి టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. బుధవారం మొదటి రోజు బాలికల కి, బాలురు తో కబడ్డీ కోకో వాలీబాల్ బ్యాడ్మింటన్, చెస్, యోగ పోటీలు నిర్వహిం చారు. ఇందులో టీం సెలక్షన్ పద్ధతిలో ఓ డి చెరువు నుండి 20 మంది ,గౌనిపల్లి 12, తంగేడు కుంట 10, మిట్టపల్లి 20, కేజీబీవీ 8, టీ.కుంట్లపల్లి 15, జీవనజ్యోతి 12, శ్రీ విజ్ఞాన్ 8, రెయిన్బో 13 మంది, బాగా ఆడిన విద్యార్థులను డివిజనల్ స్థాయిలో పుట్టపర్తిలో జరిగే టోర్నమెంట్ కు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రమణ, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, మండలంలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమ్మవారి పల్లి లో రైతులు సాగు చేసిన కంది, వేరుశనగ, సజ్జ, ఆముదం, మినప పంటలను కదిరి అగ్రికల్చర్ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భాస్కర్ రెడ్డి, కదిరి వ్యవసాయ శాఖ ఏడి సనావుల్లా, మండల వ్యవసాయాధికారిని లక్ష్మి ప్రియ లు బుధవారం పంటలను పరిశీలించారు.కంది, వేరుశనగ తదితర పంటలపై రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు. తుఫాన్ ప్రభావం ఉన్నందున పంటలు కోసే విషయంలో జాగ్రత్తలు వహించాలి. పంటలను పరిశీలించి రోగ నివారణకు తగు సూచనలు అందించారు. రైతులకు ఎటువంటి సమస్యలున్న మీ గ్రామ స్థాయిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని సంప్రదించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో అందిస్తున్న ఎరువులు, మందులు రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎంపీఈవో, రైతన్నలు పాల్గొన్నారు.

## పోటీల్లో ప్రతిభ చాటిన పీవీఎస్ విద్యార్థులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ముదిగుబ్బ, బత్తలపల్లిల్లో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో స్థానిక పీవీఎస్ పాఠశా లకు చెందిన విద్యార్థులు యోగా, ఖో ఖో పోటీల్లో అండర్ 14, అండర్ 17 విభాగాలలో ప్రతిభ చాటి ఘనవి జయం సాధించారు. స్థానిక పీవీఎస్ పాఠ శాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన మండల స్థాయి ఖోఖో క్రీడలలో పీవీఎస్ విద్యార్థులు ప్రతిభ చాటి అండర్ 14, అండర్ 17 విభాగాలలో విజయం సాధించారు. బత్తల పల్లి లో నిర్వహించిన యోగా పోటీలలో పివిఎస్ విద్యార్థులు కౌశిక్ అండర్ 14 విభాగంలోనూ, ఆసిఫ్, మణికంఠ, అర్జున్ నాయక్ అండర్ 17 విభాగం లోనూ విజయం సాధించారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను టీవీఎస్ పాఠశాల చైర్మన్ పివి నాయుడు ఘనంగా సత్కరించి అభినందిం చారు.చదువుతోపాటు విద్యార్థుల అభి రుచి, ప్రతిభ గుర్తించి వాటిలో నైపుణ్యం సాధించడానికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వ హిస్తోందని తెలిపారు. క్రీడా పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గ్రీష్మకు ఘన సన్మానం

**తనకల్లు, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాకు విచ్చేసిన ఎమ్మెల్సీ గ్రీష్మను మండల పరిధిలోని గందోడివారిపల్లికి చెందిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ చెరుకూరు గంగులయ్య తో పాటు జిల్లా మాల మహానాడు నాయకుడు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ని దుశ్శాలువ పూలమాలలతో సన్మానించారు. భగవాన్ సాయిబాబా చిత్రపటాన్ని జ్ఞాపకార్థంగా అందజేశారు. తదనంతరం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలు, భూ సమస్యలు, స్మశాన వాటికల అభి వృద్ధి, దారి సమస్యలు, పోలీస్ స్టేషన్లలో అట్రాసిటీ కేసుల పరిష్కారం వంటి అంశాలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాన్ని సమర్పించారు. వీటిపై త్వరితగతిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ గ్రీష్మ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగయ్య, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య, పెనుగొండ డివిజన్ చైర్మన్ ఎం.ఎన్. మూర్తి, జిల్లా జనరల్ సెక్రటరీ కోటకొండ కృష్ణప్ప, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున, వర్కింగ్ చైర్మన్ గొల్లపల్లి నాగేంద్ర, జాయింట్ సెక్రటరీ కురుగుంట గోవిందు, నాయకులు శ్రీనివాసులు, ఓబులేసు, గంగాధర్, ఈశ్వర్, మాల మహానాడు సీనియర్ నాయకుడు గిరి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలపై విద్యార్థులకు అవగాహన



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి సమీపంలో గల మోడల్ స్కూల్ యందు బుధవారం పదవ తరగతి ఎగ్జామ్ కమిషనర్ లాజర్, డివై ఈవో జాన్ రెడ్డెప్ప పరిశీలించారు. 2026 లో జరగబోయే పదో తరగతి పరీక్షలకు గల గదులు పరిసరాలను, సదుపాయాలను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వారు అవగహన కలి పించారు. గమ్యాన్ని ఇష్టంగా సాధిస్తే లక్ష్యం సులువుగా లభిస్తుందని, క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులు కు మెళకువలు నేర్పారు. మండల విద్యా శాఖాధికారి తిరుపాల్ నాయక్, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన

**బాలికల భద్రతపై పోలీసుల ప్రత్యేక కార్యక్రమం**



**తనకల్లు, మేజర్ న్యూస్:** నేటి సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న ఆకృత్యాలు, అఘాయిత్యాలను అరికట్టే దిశగా పోలీసు శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో బాలికల భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రూపొందించిన శక్తి యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం తనకల్లు మండల పరిధిలోని బొంతల పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీసులు నిర్వహిం చారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది చలపతి మాట్లాడుతూ మహిళలు లేదా బాలికలు ఎప్పుడైనా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నప్పుడు శక్తి యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చు. ఒక బటన్ నొక్కగానే సమీపం లోని పోలీసు సిబ్బంది సమాచారం అందుకున్న వెంటనే చర్యలు ప్రారంభిస్తారని వివరించారు.అలాగే ఆయన ప్రజలందరూ, ముఖ్యంగా విద్యార్థినులు, శక్తి యాప్ ప్రాధాన్యతను తెలుసుకుని తప్పనిసరిగా తమ మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచిం చారు. అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 181, 101, 1930, 1098 కు సంప్రదించవచ్చని తెలిపారు. పోలీసులు విద్యార్థుల తో చర్చించి భద్రతాచట్టాలు, సైబర్ నేరాల నివారణ, స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు చలపతి, షోకత్ ఖాన్, రఫీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక



**నల్లచెరువు,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్–14, 17 విభా గాల్లో చెస్, షెటిల్ పోటిల్లో ప్రతిభ కనబరిచారు.గత మూడు రోజులు క్రితం మండల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. షెటిల్ నందు యశ్వంత్, కార్తీక్,గౌస్ విద్యార్థులు ఎంపికయ్యారు.చెస్ క్రీడా నందు విద్యార్థి కులశేఖర్ డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఈటి మండల కోఆర్డినేటర్ వాదలపల్లి షఫీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులు ఎంతో కృషితో, పట్టుదల మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపిక అవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్య త్తులో జిల్లా స్థాయిలో జరుగు క్రీడా పోటీలలో గెలుపొంది మంచి విజయం సాధించి పాఠశాల పేరు ప్రతిష్ఠను నిలబెట్టాలని ఆకాంక్షించారు. తమలోని ప్రతిభను గుర్తించి తమకు క్రీడా పోటీలు నిర్వహించి విజయవంతంగా తమను ఎంపిక చేసిన అధికారులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కు విద్యార్థులు కృత జ్ఞతలు తెలిపారు. డివిజనల్ స్థాయిలో జరుగు పోటీలలో ఇదే స్ఫూర్తితో విజయం సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజగోపాల్, లక్ష్మీ నారాయణ, గౌస్ ఖాన్, అశోక్ రెడ్డి, పిడిలు లలిత, ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### పిఏబిఆర్ కుడి కాలువ

# చివరి చెరువు వరకు నీరు అందించాలి

**-అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచన**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పిఏబిఆర్ కుడి కాలువ కింద ఈసారి చివరి చెరువుకు కూడా నీరు అందించాలని అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. అనంతపురంలోని వారు తమ క్యాంప్ కార్యాలయంలో పీఏబిఆర్ జలాశయం ఎస్ఈ, ఈఈ, ఏఈ తదితరులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పీఏబీఆర్ జలాశయంలోకి నీరు వచ్చింది .. ఇంకా ఎంత నీరు వస్తుంది..ఎన్ని చెరువులకు నీరు అందించవచ్చన్నది ఆరా తీశారు. కుడికాలువ పరిధిలో రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలు ఉన్న నేపథ్యంలో దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాడిమర్రి మండలంలోని చివరి చెరువు వరకు ఈసారి నీరందాలన్నారు. ప్రతి సారి నీరు వస్తుందన్న ఆశతో రైతులు పంటలు సాగు చేసి నష్టపోతున్నారన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు నీరు అందక నష్టపోవడం సరికాదన్నారు. రైతులకు ఈసారి కచ్చితంగా నీరు అందిస్తామని చెప్పామని.. ఎట్టి పరిస్థితుల్లో నీరు అందించి తీరాలన్నారు. సుమారు 115కిలోమీటర్ల మేర కాలువ ఉన్న నేపథ్యంలో నీరు సరిపోకపోతే.. ఈ కాలువకు సమీపంలో హంద్రీ-నీవా కాలువ ఉంటుందన్నారు. అక్కడి నుంచి లింక్ కాలువ ఏర్పాటు చేస్తే కింది ప్రాంతాలకు నీరు అందించవచ్చన్నారు. ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ సూచించారు.

# పార్నపల్లి డ్యాం నుంచి నీరు విడుదల

**- పరివాహక ప్రాంత ప్రజలకు తహసీల్దార్ హెచ్చరిక**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలోని పార్నపల్లి డ్యాం గేట్ నుండి భారీగా నీటిని దిగువకు విడుదల చేసిన సందర్భంగా తాడిమర్రి తహసీల్దార్ భాస్కర్ రెడ్డి బుధవారం పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. డ్యాం గేట్ ద్వారా ఏకంగా 2000 క్యూసెక్కుల నీటిని వదిలిన నేపథ్యంలో, నది, కాలువలు మరియు దిగువ ప్రాంతాలలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. తహసీల్దార్ ఈ సందర్భంగా ప్రజలకు పలు కీలక సూచనలు చేస్తూ, దండోరా (భారీగా చాటింపు వేయడం) ద్వారా నాయనపల్లి మరియు దాడితోట, తురకవారిపల్లి గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. జాగ్రత్తగా ఉండాలి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి. చేపలు పట్టకూడదు నది లేదా కాలువ ప్రాంతాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ చేపలు పట్టడానికి వెళ్లరాదు. పశువులను దించకూడదు: రైతులు లేదా పశువుల కాపరులు తమ పశువులను నది లేదా నీటి ప్రవాహంలోకి దింపకూడదు. ఈతకు వెళ్లకూడదు యువకులు లేదా ఎవరైనా నీటిలో ఈత కొట్టడానికి ప్రయత్నించవద్దు. భద్రతా ఏర్పాట్లు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. నిఘా గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు వారి పరిధిలోని ప్రాంతాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు పరిరక్షణ స్థానిక పోలీసు సిబ్బంది వారి పరిరక్షణ మరియు భద్రతా చర్యలు చేపడుతూ, ప్రజలు నదీ ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నారు. తహసీల్దార్ విజ్ఞప్తి పార్నపల్లి డ్యాం దిగువన నివసించే ప్రజలు . రైతులు అధికారులు చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే రెవెన్యూ లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం

**యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, సహకార దర్శి గర్రి రమేష్ బాబు, క్యాంపు చైర్మన్ వంకదారి రామచంద్ర గుప్త, పిఆర్వో రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని స్వాతి క్లినిక్.. (డాక్టర్ సుబ్బారావు) లో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహాయ సహకారములతో నవంబర్ రెండవ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరాన్ని పట్టణములోని గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును ప్రసాదించుకోవలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఉచితంగా వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా ఆపరేషన్, ఉచితంగా కంటి అద్దాలు కూడా ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, వై కే శ్రీనివాసులు కోటేశ్వరరావు, బండ్లపల్లి రంగనాథ్, కౌన్సిలర్ కేతాలోకేష్, బండి నాగేంద్ర, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పక్షవాతం వచ్చిన మొదటి గంటలోనే చికిత్స పొందాలి

**- రిటైర్డ్ కంటి అంధత్వ నివారణ అధికారి సంకారపు నరసింహులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పక్షవాతం వచ్చిన తర్వాత మొదటి గంటలోనే చికిత్స పొందితే బాగా కోలుకునే అవకాశం ఉందని రిటైర్డ్ అందరితో నివారణ అధికారి సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాలలో ప్రపంచ పక్షవాత అవగాహన దినోత్సవ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి నిమిషం విలువైనదే అన్న నినాదంతో ప్రపంచ పక్షవాత అవగాహన దినోత్సవం నిర్వహించబడుతోందని తెలిపారు. పక్షవాతము అంటే మూతి వంకరబోయి, మాట తడపడుతూ, ఒక వైపున చెయ్యి, కాలు బలహీన పడుతుందని తెలిపారు. దీనికి ముఖ్య కారణం మెదడులోని రక్తనాలములలో రక్తము గడ్డ కట్టుట తోపాటు రక్తనాలములు చిట్లిపోవుట జరుగు తుందని తెలిపారు. దీనివలన మెదడు లోని సగ భాగమునకు రక్త ప్రసరణ ఆగిపోయి పక్షవాతముగా వస్తుందని తెలిపారు. అంతేకాకుండా పక్షవా తమునకు అతి ముఖ్యమైన కారణం అధిక రక్తపోటు అని తెలిపారు. కాబట్టి రక్తపోటును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యము అని తెలిపారు. తరచూ రక్తపోటు కు పరీక్షలు చేయిం చుకుని సక్రమంగా వైద్య చికిత్సలతో పాటు మందులు వాడుకోవాలని తెలిపారు.



# మద్యం దుకాణాలపై దాడులు..

**నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు.**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** జిల్లా డిపిఈఓ ఆదేశాల మేరకు ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామాలలో అనధికార మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుండి ఒక్కొక్క దగ్గర 10 మద్యం పార్టీలను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టు చేయబడిన వ్యక్తులను కోర్టుకు తరలించగా జడ్జి రిమాండ్కు పంపడం జరిగిందన్నారు. ఎవరైనా మద్యం షాపుల నుండి గొలుసు దుకాణాలకు మద్యం విక్రయిస్తే అలాంటి షాపులపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లైసెన్స్ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని వారు హెచ్చరించారు. కావున ప్రతి షాపు నుండి ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యమును విక్రయించవలనని తెలిపారు. ఈ విషయాన్ని కొనుగోలు దారులు అందరూ తెలుసుకొని సురక్ష యాప్ ద్వారా వినియోగదారులు పరిశీలించుకొని మద్యమును సేవించవలెనని తెలిపారు. ఎటువంటి అనుమానం మద్యం ప్రియులకు వచ్చినయెడల ఎక్సైజ్ సీఐ. చంద్రమణి సెల్ నెంబర్ 9440902562 కు తెలియజేయాలని తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక కారు డ్రైవర్ ఆత్మహత్య..

**వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్.**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** పట్టణంలోని సిద్ధయగుట్ట , నెహ్రూ నగర్ కు చెందిన ఉర్లకుంట శ్రీనివాసులు (48) అప్పుల బాధ తాళలేక పక్కనే గల ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. అనంతరం వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మృతుడు శ్రీనివాసులు ఫైనాన్స్ దగ్గర, ఇతరుల వద్ద అప్పులు చేసి కారును కొనుగోలు చేశాడని, కారు బాడిగలు సరిగా రాలేకపోవడం, కుటుంబ పరిస్థితులు సరిగా లేకపోవడం, ఈ మదనతో బుధవారం తెల్లవారుజామున ఉరి వేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఎస్సై కేతన్న చేరుకొని మృతికి గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. మృతునకు భార్య అరుణతో పాటు హేమంత్ బీటెక్ ఫస్టియర్, తన్విష్ అను కుమారులు కలరు. మొత్తం మీద ఈ ఘటన అందరినీ కలిచి వేసింది.

# ముత్యాలమ్మ గుడిలో హుండీ చోరీ...

**దొంగలను త్వరితగతిన పట్టుకుంటాం.. ఎస్సై సుధాకర్ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలో ప్రఖ్యాతిగాంచిన నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో మంగళవారం రాత్రి దుండగులు గుడి తలుపులు పగలగొట్టి హుండీని ధ్వంసం చేసి, భక్తులు వేసిన నగదును ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే రామగిరి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ యాదవ్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, క్లూస్ టీమ్‌ను పిలిపించి సాక్ష్యాధారాలను సేకరించారు. గుడిలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దుండగుల సంఖ్య, వారు వచ్చిన సమయం వంటి వివరాలు స్పష్టంగా లభించలేదు. ఈ విషయం పై ఈవోని వివరణ కోరగా, ఈవో ఆఫీస్ లో ఎలక్ట్రికల్ పనులు జరుగుతున్నందున తన అసిస్టెంట్ విద్యుత్ సరఫరా నిలిపివేశాడు అని తెలిపారు. గుడిలో పనిచేసే సిబ్బందిని విచారణకు రేపు ఉదయం పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని సూచించడమైనది. రామగిరి ఎస్సై జి. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో కూడా ఇలాంటివే హుండీ చోరీ కేసులు వారంరోజుల్లోనే చేధించి దొంగలను జైలుకు పంపాం. ఈసారి కూడా అమ్మవారి ఆశీస్సులతో దొంగలను త్వరితగతిన పట్టుకుంటాం అని తెలిపారు.

# అక్కదేవతల దేవాలయ నిర్మాణానికి విరాళం



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గరిశనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అక్కదేవతల దేవాలయ నిర్మాణానికి కోడేకండ్ల గ్రామ నివాసి అంద్ర మోహన్ నాయుడు తమ ఉదారతను చాటుకున్నారు. దేవాలయ నిర్మాణ పనుల కోసం ఆయన స్వచ్ఛందంగా రూ. 10,116 (పదివేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందించారు. మోహన్ నాయుడు గారిని అక్కమ్మ గార్ల దేవాలయం నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విరాళం దేవాలయ నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలో భక్తి భావం, దాతృత్వం వెల్లివిరియడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**ఆస్పత్రి కమిటీ సమావేశం**




**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సూపరింటెం డెంట్ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హెచ్‌డిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సోంపాలెం నాగభూషణం, శ్రీనివాసులు, సురేష్, గోపి లు హాజరయ్యారు. ఈ సమావేశంలో సోంపాలెం నాగభూషణం మాట్లాడుతూ ఈ ఆసుపత్రికి పెద్ద ఎత్తున రోగులు వస్తున్నారు. ప్రజలకు అవసరమైన అన్ని వైద్య వసతులు అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు చేపడతామన్నారు. ప్రతి బుధవారం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు, ఆపరేషన్లు, రక్త పరీక్షలు, డెంటల్ సేవలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. త్వరలోనే కొత్త భవనం ప్రజల సేవలో రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, సాదియా, సులోచన, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి కన్వీనర్ శ్రీనివాస్



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని ఆదేపల్లి గ్రామానికి చెందిన నరసప్ప కుమారుడు మల్లికార్జున కియా కంపెనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాస్, మండల టిడిపి నాయకులు విశ్వనాథ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శేఖరప్ప,గంగరాజు, శ్రీనివాసులు, సురేష్ తదితరులు గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.

## లేఔట్ల క్రమబద్ధీకరణకు గడువు పెంపు

**మున్సిపల్ కమిషనర్**

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి మున్సిపల్ పరిధిలో అనధికార లేఔట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం మరోసారి గడువు పొడిగిం చినట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. 50% రాయితీతో ప్రజలు తమ అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించుకోవాలని, 2026 జనవరి 23వ తేదీ వరకు ప్రభుత్వం తడువు పొడిగించిందని, ఎల్ ఆర్ ఎస్ కు ఎందుకు రావాలని కమిషనర్ కోరారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే

**● క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి ● జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప**

**కదిరి, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప పేర్కొన్నారు. బుధవారం కదిరి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కదిరి డివిజన్ స్థాయికి సంబంధించి స్కూల్ గేమ్స్ ప్రదర్శన ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో కిష్టప్ప హాజరయ్యారు. బాల, బాలికలకు అండర్ 14, 17 విభాగాల్లో, చెస్ యోగ షటిల్ క్రీడ పోటీలు డిఇఒ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డివో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలను సైతం ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర జిల్లా స్థాయి సర్టిఫికెట్లు ఉన్న విద్యార్థులకు క్రీడ కోటా కింద ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని పేర్కొనడం జరిగింది. ప్రతి విద్యార్థి గెలవాలన్న కసి తో క్రీడల్లో పాల్గొనాలని డీఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుల్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం, డివిజన్ కోఆర్డినేటర్ లస్కర్ నాయక్, పిడీలు, పీఈటీలు హరి, శంకర్ నాయక్, రవీంద్ర నాయక్ , సాయి కృష్ణ ,షబ్బీర్ ,బాబ్జాన్ రమణ, యశోద, సుజాత, పద్మ, మహేశ్వరి, రేవతి, కోమల , అశ్విని లతోపాటు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## జాతీయ త్రో బాల్ పోటీల్లో.. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం

**భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని వక్తల పిలుపు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గుజరాత్ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన 33 వ జూనియర్ బాలుర, బాలికల జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో అనంతపురం రూరల్ మండలంలోని ఏరా ఇంటర్నేషనల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు రంజిత్, ప్రభు వరమ్ నాయక్, సాజిద్ హుస్సేన్ , బాలికల విభాగంలో దర్శితారెడ్డి, ఎం.ప్రీతి, హర్షిత లు అద్భుత ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. పోటీలు ముగించుకొని జిల్లాకు చేరిన రంజిత్, సాజిద్ హుస్సేన్, కోచ్ రాజులకు అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీ బిఎన్ఆర్ కాలనీలో ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. జాతీయ త్రో బాల్ పోటీల్లో సత్తా చాటిన రంజిత్, సాజిద్ హుస్సేన్ లకు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నాగరాజు, టిడిపి జిల్లా నాయకులు రాయల్ మధులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ రాచానుపల్లి గ్రామీణ ప్రాంతానికి చెందిన రామ్మోహన్, లలితమ్మల కుమారుడు రంజిత్ కుమార్.. తల్లిదండ్రులు, ఏరా పాఠశాల డైరెక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి, కోచ్ రాజు, రాజు ప్రోత్సాహంతో జాతీయస్థాయి క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ జాతీయ త్రో బాల్ పోటీల్లో ఏరా పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో మూడవ స్థానం, బాలికల విభాగంలో నాల్గవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కైవసం చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని తెలియజేసి విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించారు. భవిష్యత్తులో క్రీడా పోటీలలో మరింత రాణించి .. తల్లిదండ్రులకు, గురువులకు, పుట్టిన ఊరికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## హేమావతిలో వైసిపి, కాంగ్రెస్ నుంచి టిడిపిలోకి వలసలు

**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 29:** హేమావతి పంచాయితీ కేంద్రంలో వైసిపి, కాంగ్రెస్, పార్టీకి చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి గారి ఆధ్వర్యంలో మాజీ టెంపుల్ చైర్మన్ నాగరాజు, రవీంద్ర వీరితోపాటు అనేక కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు, వారికి పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,యువ నాయకులు నారా లోకేష్, ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని పరిశ్రమలు రాష్ట్రానికి పరుగులు పెడుతున్నాయని దానివల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అదేవిధంగా రైతులకు హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు ఇస్తున్నామని,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని త్వరలో అమరాపురం మండలానికి హంద్రీనీవా జలాలు వస్తున్నాయని గ్రహించి తామ కూడా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని గ్రహించి ఇన్ని సంవత్సరాలు వైసిపి కాంగ్రెస్ పార్టీలో ఉన్న తమకు న్యాయం జరగలేదని, మమ్ములను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు, అందుకోసం తెలుగుదేశం పార్టీలో చేరి మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా కృషి చేస్తామన్నారు. టిడిపిలో చేరిన వారికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కలిసిమెలిసి పనిచేసే పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సూచించారు ,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, క్లస్టర్ ఇన్చార్జిలు కృష్ణమూర్తి, ఎంపిటిసి ఓంకార్ స్వామి, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కార్యదర్శి నాగరాజు, నవీన్,



డైరెక్టర్ దాదు, టెంపుల్ చైర్మన్ కరేగౌడ్ , ప్రకాష్ శివకుమార్ మలింగప్ప, రఘు, మంజునాథ్, తిప్పజ్జ, కుమార్ స్వామి, హేమావతి రామచంద్రప్ప, గొల్ల మారనపల్లి రామచంద్ర, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ కళాశాలను సందర్శించిన రాష్ట్ర అసిస్టెంట్ కమిషనర్ లాజర్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యా లయాన్ని బుధవారం రాష్ట్ర అసిస్టెంట్ కమిషనర్ లాజర్, పెనుగొండ డివైఈవో జాన్ రెడ్డప్ప, ఎంఈఓ కళ్యాణి, కలిసి సందర్శించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రముగా పరిగణ నలోకి తీసుకోవడానికి స్కూల్ భవన సామ ర్థ్యం, భద్రతా ఏర్పా ట్లు, వసతి వంటి అంశాలను పరిశీలించి ఎస్ ఓ హామీలను వివ రాల అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా లాజర్, జాన్ రెడ్డప్ప, విద్యార్థులతో మాట్లాడి మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని సూచిం చారు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో తమ ప్రతిభను చాటుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపు తప్పి బోల్తా



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యర్రగుంటపల్లి సమీ పంలో కదిరి నుండి మదనపల్లి వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి రోడ్డుకు దిగువ ప్రాంతంలో బోల్తా పడింది. అదృష్టవ శాత్తు కారులోని వారు స్వల్ప గాయాలు మినహా ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

## మడకశిరలో శాస్త్రవేత్తల బృందం పర్యటన



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కే గుండుమల గ్రామపంచాయతీలో సాగుచేసిన వరి, వేరుశెనగ, రాగి మొక్కజొన్న, కంది మరియు ఉలవ పంటలను బుధవారం వ్యవసాయ పరిశోధన సంస్థ అనంతపురం శాస్త్రవేత్తలు భాస్కర రావు, లక్ష్మణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరిలో కాండం తలుచు పురుగు మరియు ఆకు మడత పురుగు ను గమనించా మన్నారు. పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందు ఒక లీటర్ నీటికి ఒక గ్రామ కలిపి పిచికారి చేసుకోవాలని వారు రైతులకు సూచించారు. అదేవిధంగా వాతావరణం మబ్బులు కమ్ముకొని ఉండటం వలన తెగుళ్ల వచ్చే అవకాశం ఉందని పొటాష్ ఎరువు ను ఒక ఎకరాకు 50 కేజీల చొప్పున వేయాలని రైతులకు సూచించారు. కందిలో కాయ ఈగ, శనగపచ్చ పురుగు మరియు మారుక మచ్చల పురుగు ఆశించవచ్చునని నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 ఎమ్మెల్ లేదా అసిపేట్ 1 గ్రామ్ లేదా క్వినాల్ ఫాస్ 2 ఎమ్మెల్ లేదా కురాజన్ 0.3 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఏమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని వారు రైతులకు సూచించారు. సేంద్రియ వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం పాటించడం వలన నేల ఆరోగ్యము భూసారము పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చునని, రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యుల తీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం

**సమయపాలన పాటించారా అంటూ ప్రశ్నలు**
**ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే**
**కనీస వైద్యం అందించడం లేదని రోగుల ఫిర్యాదు**
**ఓపి విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే**
**తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని బుధవారం ఉదయం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 9 గంటలకే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్న ఆయన రోగులకు ఓపీ అందించే దగ్గర నుంచి ఆయా విభాగాలలో ఉన్న ఓపి సేవలను ఆయన పరిశీలించారు. విభాగాలలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆయన తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. విధులకు హాజరు కాకుండా ఏమి చేస్తున్నారంటూ ప్రశ్నలు వేశారు. కనీసం ఆయనకు సమాధానం చెప్పలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలు ఉన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓపి కొనసాగించాల్సిన విధి ఉండగా, కనీసం ఒక్కరు కూడా విధులకు హాజరు కాకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోగులకు సేవలు అందించేవారు సేవా దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. దీంతో ఆయన ప్రత్యేకంగా రోగులతో మాట్లాడారు. కనీసం తమను చూడకుండానే కేవలం మందులు రాసి ఇంటికి పంపుతున్నారని చాలామంది ఆయనకు ఫిర్యాదు చేశారు. కనీస వైద్య సేవలను అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆయనకు రోగులు ఫిర్యాదు చేశారు. ఇలా అయితే పరిస్థితి ఏమవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ప్రజా వైద్యాన్ని అందించే దిశగా అడుగులు వేస్తుంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులు సమయపాలన పాటించకుండా రోగులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలను పరిశీలించిన ఆయన కనీస వైద్యం కూడా కరువైందని మండిపడ్డారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని 1200 పడకలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. తప్పకుండా సమయపాలన ను పాటించాలని ఆదేశించారు. ఈ వివిధ విభాగాలను పరిశీలించి సంబంధిత అధికారులు ఎందుకులేరని ప్రశ్నించారు. కేవలం రెండు మూడు మాత్రలను మాత్రమే అందిస్తున్నారని రోగులు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ శ్రీనివాస శౌరి, ఏడి డాక్టర్ సౌజన్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### "సూర్య" కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో నెలకొని ఉన్న అనేక సమస్యలపై 'నేటి దినపత్రిక సూర్య' ప్రచురిస్తున్న కథనాలపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ బుధవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పని వేళలకు సంబంధించి ఉదయం 9 గంటలకే ఆసుపత్రికి చేరుకున్నారు. ఆయా విభాగాల వారీగా జరుగుతున్న నిర్లక్ష్య వైఖరి పై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని అసహనాన్ని వ్యక్తం చేశారు. వార్త కథనాలు ప్రచురితమవుతున్న కనీసం అధికారులలో కనీస స్పందన లేకపోవడం వాటిని పూర్తిగా నివారించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి ఆయన వారితో ఘాటుగా స్పందించారు. ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతో విధులకు హాజరవ్వాలని వారికి సూచించారు.

# నవంబర్ 10లోగా చేపట్టిన పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో నవంబర్ 10 లోగా చేపట్టిన ఇంజనీరింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, హెచ్ ఎన్ ఎస్ ఎస్ తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులతో పుట్టపర్తిలో శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా చేపట్టిన పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక శాఖ ద్వారా రూ.10 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సదరు నిధులతో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఇప్పటికే చేపట్టిన పనులన్నింటిని నవంబర్ పదిలోగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఆయా శాఖల ద్వారా ఎన్ని పనులు చేపట్టారు, మొత్తం ఖర్చు, ఇప్పటివరకు పూర్తయిన పని, ఇంకను చేయాల్సిన పని ఎంత, ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్న నివేదికను తనకు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. చిత్రావతి నది ట్యాంక్ బండ్ పొడవునా సుందరీకరణ పనులు జరుగుతున్నాయని, అక్కడ వాచ్ అండ్ వార్డ్ ఉండాలన్నారు. పారిశుద్ధ పనులకు ఎంతమంది కార్మికులను తీసుకున్నారు, ఎన్ని ట్రాక్టర్లు ఏర్పాటు చేస్తున్నారు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు తదితరాలపై నివేదిక సమర్పించాలని పబ్లిక్ హెల్త్ శాఖను ఆదేశించారు. జల వనరుల శాఖ, హెచ్ఎన్ఎస్ఎస్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల ద్వారా చేపట్టిన పనుల ప్రగతిపై కూడా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఆర్ అండ్ బి ద్వారా చేపట్టిన పనులను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

# మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం అమలు పకడ్బందీగా చేయాలి



**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్...** –మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం అమలు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ వ్యవస్థ నిర్మూలనపై మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా పంచాయతీ అధికారి మరియు సంబంధిత అధికారులతో జిల్లా విజిలెన్స్ కమిటీ (మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం - 2013) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాన్ హెూల్ లో మనుషులను దింపకుండా చిన్నపాటి మిషనరీతో పనులు చేయించేలా చూడాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, సబ్బులు, రేడియో జాకెట్, బ్లౌజులు, యూనిఫామ్, తదితర అన్ని రకాల పరికరాలు, ఇతర సామగ్రి అందించాలన్నారు. హౌసింగ్ కింద మాన్యువల్ స్కావెంజర్స్ కి సంబంధించి 61 మందికి ఇల్లు ఇవ్వడం జరగగా, మిగిలిన వారికి స్థలం కేటాయించేలా మానిటర్ చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు, కుటుంబ సభ్యులకు ఇంటి స్థలం, ఇల్లు, స్కిల్ డెవలప్ కింద శిక్షణ అందజేయాలన్నారు. సబ్ డివిజన్ స్థాయిలో మాన్యువల్ స్కావెంజర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్స్ జాబితా తీసుకొని కొత్తగా పారిశుద్ధ్య కార్మికుల నియామకాల్లో ప్రాధాన్యత ఇచ్చి వారిని నియమించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెకప్ లను చేయించాలన్నారు. ఎవరైనా మెంబర్లు సమావేశంలో సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు...

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# నకిలీ మద్యంపై ఎక్సైజ్ శాఖ కఠిన నిఘా!"

"మద్యం వినియోగదారులు తప్పనిసరిగా 'ఎక్సైజ్ సురక్ష' మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి"
"నాణ్యమైన మద్యం కోసం మీ చేతుల్లోనే సురక్షా పరికరం, ఎక్సైజ్ సురక్షా యాప్"
"బెల్టు షాపులపై విస్తృత దాడులకు ఆదేశాలు
-డిప్యూటీ కమిషనర్ పి. నాగ మద్దయ్య"



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** నకిలీ మద్యం విక్రయాలపై కట్టడి, వినియోగదారుల భద్రత కోసం ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. గౌరవ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ నాగ మద్దయ్య , అసిస్టెంట్ కమిషనర్ శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి గారు, మరియు జిల్లా ప్రోహిబిషన్ ,ఎక్సైజ్ అధికారి రామమోహన్ రెడ్డి, అనంతపురం పట్టణంలోని వివిధ మద్యం దుకాణాలు, బార్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా మద్యం నిల్వలు, రికార్డులు పరిశీలించడం తో పాటు, వినియోగదారులకు "ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్" గురించి అవగాహన కల్పించారు.

ఈ యాప్ ద్వారా వినియోగదారులు తమ స్వంత మొబైల్ ఫోన్‌లో మద్యం బాటిల్‌పై ఉన్న %ు=% కోడ్‌ను స్కాన్ చేసి, ఆ మద్యం నాణ్యమైనదో లేక నకిలీదో స్వయంగా తెలుసుకోవచ్చు. డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య గారు మాట్లాడుతూ, "జిల్లాలో నకిలీ మద్యం విక్రయాలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగుతుంది. బెల్టు షాపులు ఎక్కడా లేకుండా ఉండేందుకు విస్తృత దాడులు నిర్వహించమని అన్ని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశాం.

ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి అక్రమ విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు" అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణ గారు, ఎస్ఐలు జయ నరసింహ, జాకీర్ హుస్సేన్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సమృద్ధ భారత్ కోసం అందరం కృషి చేయాలి

**- మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు**
**- ఆత్మ నిర్భర్ భారత్ కరపత్రాలు విష్కరణ**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: భారతదేశాన్ని ఆత్మనిర్భరంగా, స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడమే ప్రధాని నరేంద్ర మోదీ గారి ప్రధాన లక్ష్యమని మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు అన్నారు. స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో "ఆత్మనిర్భర్ భారత్ %-% స్వయం సమృద్ధ భారత్" కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.

మన దేశం 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగాలన్న దిశగా మనమందరం కృషి చేయాలి. ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు 'స్వయం సమృద్ధ భారత్' కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు తన వంతు పాత్రగా స్వీకరించాలి అని హరీష్ బాబు అన్నారు. స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను ప్రోత్సహించాలనీ, ఓకల్ ఫర్ లోకల్ భావనను ప్రజల్లో మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ అభివృద్ధికి ప్రాథమిక బలం స్వదేశీ ఉత్పత్తులే అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చూపుతున్న దిశలో మన దేశం ఆత్మనిర్భరత వైపు దూసుకెళ్తోంది. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. మన అందరం కలిసి ఈ ఉద్యమానికి భాగస్వాములమవుదాం అని ఆయన పిలుపునిచ్చారు. ఆత్మనిర్భర్ భారత్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి బీజేపీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి వెళ్లి మోదీ సంకల్పాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలని హరీష్ బాబు అన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ నాయకులు నబి రసూల్, చిన్న ఆదినారాయణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 31న జాతీయ ఐక్యతా దినోత్సవం

**- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరంలో ఐక్యతా ర్యాలీ**
**- విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, ఈ నెల అక్టోబర్ 31న దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యతా ర్యాలీల లో భాగంగా, సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో కూడా ఈ కార్యక్రమం వైభవంగా జరుప తలపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఐక్యతా ర్యాలీని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31వ తేదీ ఉదయం ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరుకానున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశాన్ని ఏకం చేసిన మహానేత. ఆయనజీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన స్ఫూర్తితో నడవాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ధర్మవరం ప్రజలంతా ఈ ర్యాలీలో చురుకుగా పాల్గొని జాతీయ ఐక్యతకు తమ మద్దతు తెలియజేయాలి, అని తెలిపారు...దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన పటేల్ జయంతి సందర్భంగా జరగబోయే ఈ ఐక్యతా యాత్రలో మన యువతరం దేశభక్తి, ఐక్యతా భావాలను మరింతగా బలపరుచుకోవాలి. రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతున్న ఈ జాతీయ ఐక్యతా కార్యక్రమంలో ధర్మవరం ప్రజలందరూ, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పుర ప్రముఖులు, సామాజిక సేవకులు పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు.

## పిఆర్సి కమిషన్ వెంటనే వేయాలి

**- డిమాండ్ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పిఆర్సి కమీషన్ వేయాలి, వేతన సవరణ కమిషన్ ను తక్షణమే అమలు చెయ్యాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్, జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కేంద్ర కార్యాలయం పుట్టపర్తి లో బుధవారం జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వినయ్ మోహన్, కార్యదర్శి సాంబ శివమ్మ విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పి ఆర్ సి కమీషన్ వేయాలని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు త్వరితగతిన పూర్తిచేయాలని, గ్రామ సచివాలయ ఉద్యోగులకు, స్టాఫ్ నర్స్ లకు అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లా మహిళా కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఏర్పాటు, జిల్లా కార్యవర్గంలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేశారు. ఈ సమావేశంలో అన్ని తాలుకల కార్యవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ లేకుండా భూ సమస్యలు పరిష్కరించాలి..

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..-జిల్లాలో ఆయా ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ లేకుండా భూ సమస్యలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూ బదలాయింపు, రీ సర్వే, ఈ పంట నమోదు మరియు కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు మరియు ఇతర రెవెన్యూ అంశాల గురించి జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులు (ఎన్హెచ్) 67, 510ఏ, 544, 52లకు సంబంధించి పెండింగ్ ఉన్న అనెగ్జర్స్, రిపోర్టులు పంపించాలన్నారు. వివిధ రైల్వే ప్రాజెక్టుల పరిధిలో భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న నివేదికలను ఆర్డీఓలు పంపించాలన్నారు. మాజీ సైనికులకు అసైన్మెంట్ భూమి కేటాయించేందుకు సర్వే చేసి ప్రతిపాదనలు తయారుచేసి వచ్చే నెల 10వతేదీలోపు కలెక్టరేట్ కు పంపించాలని సూచించారు. కంబదూరు, గుత్తి పరిధిలో సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం లీజుకు సంబంధించి సర్వే పూర్తి చేసి నివేదికలు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబులేశు స్వామి ఆలయానికి ఎమ్మెల్యే సహకారంతో నీటి సౌకర్యం..

**కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు..**



రామగిరి మేజర్ న్యూస్: పరిటాల కుటుంబం అంటేనే మంచికి మారుపేరు అని , బడుగు బలహీన వర్గాల కోసం ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటుంది. అలాగే నేడు రామగిరి గ్రామపంచాయతీ, కంచికుంట గ్రామ సమీపాన వెలసిన"ఓబులేశ్వర స్వామి దేవాలయం"కొరకు మండల ఎంపీపీ గ్రాంట్ కింద రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో,రామగిరి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుల సహకారంతో," -250000/- రూ శ్రీ ఓబులేశ్వర స్వామి దేవాలయం"దగ్గర బుధవారం బోర్ వెల్ వేయించడం జరిగింది. ఆలయ అర్చకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరముల నుంచి దేవాలయం దగ్గర భక్తాదులకు నీటి సౌకర్యం చాలా ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు మన ప్రియతమ నాయకురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ సహకారంతో త్రాగునీరు కోసం బోర్ వేయించడం వలన మా సమస్య పరిష్కారమైనది.మా దేవస్థానం కోసం సహకరించినటువంటి ప్రియతమ నాయకురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ కు రామగిరి గ్రామ పంచాయితీ నాయకులకు, ఎంపీపీ కి గ్రామ ప్రజలకు దేవాలయం కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి

**ప్రిన్సిపాల్ రమేష్ శెట్టి**

**టైటిల్- చిత్రకళ పోటీలలో పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ...**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు బాల దశ నుండే నైతిక విలువలను పెంపొం దించుకోవాలని పేరూరు గురు కుల పాఠశాల ప్రిన్సి పాల్ రమేష్ శెట్టి పేర్కొన్నారు. రామగిరి మండలంలోని మక్కిన వారి పల్లిలో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు పేరూరు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు బుధవారం విజిలెన్స్ అవర్ షేర్డ్ రెస్పాన్సిబిలిటీ అనే అంశంలో భాగంగా యాంటీ కరప్షన్- అవినీతి రహిత సమాజం పై చిత్రకళా పోటీలను నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు మరియు పాల్గొనిన విద్యార్థులందరికీ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంలో పవర్ గ్రిడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డిజియం) రాజేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఏదైనా సాధిస్తారని ఆయన తెలిపారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి నిమిత్తం సహాయ సహకారాలను అందిస్తామని సభాముఖంగా తెలియజేశారు. అలాగే విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీస్తున్నందుకు చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీరాములుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అసెంబ్లీకి బిఎస్ఆర్ విద్యార్థి ఎంపిక



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, ఎలాక్యూషన్ , క్విజ్ పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం లోని సంజయ్ నగర్ లో గల బి ఎస్ ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి. జస్వంత్ విజయం సాధించి, రాష్ట్ర అసెంబ్లీకి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీ అమరావతిలో జరిగే విద్యార్థి అసెంబ్లీలో పాల్గొంటారని ధర్మవరం మండల విద్యాధికారులు శ్రీమతి రాజేశ్వరి దేవి, శ్రీ గోపాల్ నాయక్ తెలియజేశారు. నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండల పాఠశాలల నుంచి ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ పోటీల్లో విజయం సాధించిన టీ. జస్వంత్ ను మండల విద్యాధికారులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ వర కుమారి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్. రవీందర్ రెడ్డి, ప్రేమసాగర్, సుదర్శన, విజయలక్ష్మి ఇతరు ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జస్వంత్ మాట్లాడుతూ మా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఈ రవీందర్ రెడ్డి సలహాలతో నేను ఈ విజయం సాధించని తెలియజేశాడు. అసెంబ్లీలో ధర్మవరంలో విద్యాభివృద్ధి, చేనేత సమస్యల గురించి ప్రస్తావిస్తానని తెలియజేశాడు.

# రచ్చబండ కార్య క్రమంలో సంతకాల సేకరణ



**గాండ్లపెంట,మేజర్ న్యూస్:** మండలంలోని గాండ్ల పెంట, సోమయాజులపల్లి, తూపల్లి, మల్లమీద పల్లి గ్రామాల నందు బుధవారం రచ్చబండ కార్యక్రమాన్ని వైకాపా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ పేద ,మధ్యతరగతి విద్యార్థులకు పిపిపి విధానంతో వైద్య విద్య దూరమవుతుందని, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు రచ్చబండ కార్యక్రమాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపేంతవరకు తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని పేద విద్యార్థుల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండదండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల వైకాపా కన్వీనర్లు శంకర్ నాయుడు, ఖాజావలి, జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, లింగాల లోకేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాతం జగన్మోహన్, మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, గజ్జల లోకేశ్వర్ రెడ్డి ,విజయ్ కుమార్ రెడ్డి, కృష్ణా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిని వీడి తెదేపా లో చేరిన వైస్ ఎంపీపీ నరసింహ మూర్తి, నాయకులు

## పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హరే సముద్రం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి వైస్ ఎంపీపీ నరసింహమూర్తి పార్టీని వీడి తెదేపా పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.వైసీపీ వైస్ ఎంపీపీ నరసింహమూర్తి తో పాటు హరే సముద్రం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు హనుమంతరాయప్ప, నారాయణప్ప, రమేష్ ,భూతప్ప నాగరాజు, శివమ్మ, 20 కుటుంబాలు వైసిపి పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు నాగరాజు, తిప్పేస్వామి ,సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, ఎంపీటీసీ హనుమంతరాయప్ప, కరియన్న, జయరాం, నాగేంద్రప్పా, రమేష్,నరసింహమూర్తి నారాయణప్ప,మారుతి ,హరి, మాజీ ఎంపీటీసీ నంజుండ, రామాంజనేయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పట్టాలు పొందిన భూములను స్వాధీనం చేసుకోవాలి

## వాటిల్లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని.. సిపిఐ నాయకులు ఆందోళన



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ముదిగుబ్బ పట్టణ చుట్టుపక్కల వైసిపి అధికారంలో ఉన్న సమయంలో పార్టీ నాయకులు కబ్జా చేసి అక్రమంగా పట్టాలు పొందాలని, ఆ భూ ములను తక్షణమే స్వాధీనం చేసుకో వడంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని బుధవారం సిపిఐ నాయకులు తహ సిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మండల కార్యదర్శి చల్లా శ్రీని వాసులు, నాయకులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ భాస్కర్ రెడ్డికి అందజేశారు. శ్రీనివాసులు మాట్లాడు తూ 2019-24 మధ్య కాలంలో వైసిపి నాయకులు ముది గుబ్బ చుట్టుపక్కల కోట్లు విలువచేసే స్థలాలను కబ్జా చేశారని ఆరోపిం చారు. అప్పటి అధికా రులతో కుమ్మక్కై నిబంధనలకు విరు ద్ధంగా పట్టాలు పొందారన్నారు. ఈ పరిస్థితిలో పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వ డానికి కానీ స్మశాన వాటిక ఏర్పాటు గానీ ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకు స్థలం లభించలేని పరిస్థితి నెలకొందన్నారు. పట్టణానికి దగ్గరలో వైసీపీ నాయకుల అధీనంలో ఉన్న కదిరి - అనంతపురం బైపాస్ రోడ్డులో దొరిగల్లు పొలంలోని 1359 సర్వే నెంబర్లు నాలుగు ఎకరాల 70 సెంట్లు, గుంజేపల్లి పొలంలోని సర్వే నెంబర్ 826 రెండు ఎకరాల 4 సెంట్లు తో పాటు కస్తూరి బాయి స్కూల్ పక్కనే 1189 /4 సర్వే నెంబర్లో అక్రమంగా లేఔట్ వేసిన ఒక ఎకరా ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకోవా లన్నారు. కనుక ఇప్పటికైనా తక్షణమే కబ్జా రాయుళ్ల చేతిలో ఉన్న విలువైన ప్రభు త్వ స్థలాలను స్వాధీనం చేసుకొని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు స్మశానవాటికల ఏర్పా టుకు కూడా స్థలం కేటాయించాలని వారి కోరారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు సిబ్బంది కూడా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పట్ల నిబద్ధతగా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో త్వరలోనే కలెక్టర్కు నివేదిస్తామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శులు తిప్పయ్య, ఈశ్వర నాయక్, రైతు సంఘం నాయకులు నాయుడు, ధాబా రామకృష్ణల తోపాటు ఆ పార్టీ స్థానిక నాయ కులు ఆదెప్ప, ఎల్ వెంకట్రాముడు, భాస్కర్ నాయుడు, మధు, గంగులప్ప, వెంకటేశ్వర నాయక్, ప్రసాద్ నాయక్, కొండయ్య,శంకర, సరస్వతి భాయి, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌లకు, కార్యదర్శులకు శిక్షణ

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు డిజిటల్ అసిస్టెంట్లకు ఇంజ నీరింగ్ అసిస్టెంట్లకు బుధవారం గ్రామ పంచాయతీ సొంత వనరులు పెంపొందించుకునే విధా నాలపై డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ పంచాయ తీలలో సొంత వనరు లు అయినటువంటి ఇంటి పన్నులు, పన్నే తర లైసెన్స్ ఫీజులు మార్కె ట్ ఫీజులు బిల్డింగ్ ఫీజులు ఏ విధంగా నిర్ణయించుకొని వసూలు చేయాలనే దానిపైన శిక్షణ ఇచ్చారు. పన్నులు, పన్నేతరములు ఈ సంవత్సరంలో 100% వసూలు చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధి నిమిత్తం ఖర్చు చేయాలని సూచించారు.

## నవంబర్ 1న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని మాదిగలందరినీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు సతీష్ కుమార్, పలక ఆంజనేయులు, ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీరాములు, నరసింహులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పర్యటన

**లింగమనల్లి గ్రామంలో రక్షిత తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించునున్న ఎమ్మెల్యే**
**పార్టీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలి**
**మండల పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి పిలుపు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** నేడు మండలంలో రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పర్యటించనున్నారు.. ఈ నేపథ్యంలో హీరేహాళ్ మండలంలోని లింగమనల్లి గ్రామంలో రక్షిత తాగునీటి కేంద్రాన్ని గురువారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభిస్తున్నట్లు పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు... ఈ సందర్భంగా మండలంలో ఉండే పార్టీ నాయకులు, మండల నాయకులు, బి ఎల్ ఏ లు, యూనిట్ ఇన్చార్జులు, అనుబంధ విభాగ కమిటీ సభ్యులు , గ్రామ కమిటీ సభ్యులు పాల్గొనాలని కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు..

## హిందూపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని బీఎస్పీ డిమాండ్

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం ప్రెస్‌క్లబ్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు కొల్లకుంట నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, హిందూపురం టిడిపి కంచుకోటగా ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని విమర్శించారు.కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ హిందూపురానికి జిల్లా హోదా సాధించలేకపోయారని తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆరు కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ అందులో హిందూపురం లేకపోవడం దురదృష్టకరమన్నారు. హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు బీఎస్పీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాంజినప్ప, జి.లక్ష్మీనారాయణ, ఆదినారాయణప్ప, సుబ్బరాయప్ప, నాజిం, గంగాధర, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# రహదారిపై ప్రవహించిన డ్రైనేజీ నీరు..

## దుర్వాసనతో ఇబ్బంది పడిన ప్రజలు..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో డ్రైనేజీ నీరు ఉన్నపలంగా ప్రధాన రహదారిపై ప్రవహించడంతో దుర్వాసన భరించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బుధవారం మధ్యాహ్నం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా కల ఓ భవనం నుంచి డ్రైనేజీ నీరు పెద్ద ఎత్తున రహదారిపై ప్రవహించింది. పోలీస్ స్టేషన్ ప్రాంతం నుంచి సత్యమ్మ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున డ్రైనేజీ మురికి నీరు ప్రవహించడంతో దుర్వాసన భరించలేక పట్టణ ప్రజలు గంటలపాటు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై ఒకవైపు విద్యుత్తు లైన్ల మరమ్మతులు జరుగుతుండగా, మరోవైపు డ్రైనేజీ మురికి నీరు పెద్ద ఎత్తున ప్రవహించడంతో అక్కడ పనులు నిర్వహిస్తున్న వారు, పాదాచారులు, దుకాణాల యజమానులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జయంతి వేడుకల సందర్భంగా డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో చక్కదిద్దాల్సిన సంబంధిత అధికారులు వాటిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో పట్టణంలో ప్రతిరోజు ఏదో ఒకచోట డ్రైనేజీ నీరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో పట్టణవాసులు దుర్వాసనను భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నాలుగు రోజుల క్రితం ఆంజనేయ స్వామి కూడలిలోని రహదారికి కుడివైపున గల ప్రాంతంలో వర్షపు నీరు సాఫీగా ముందుకు వెళ్లడానికి మరమ్మతులు చేసే క్రమంలో కాలుపై ఉన్న బండలను తొలగించారు. బండలు తొలగించిన ప్రాంతంలో కాలువను శుభ్రం చేయించాల్సిన అధికారులు జెసిబి యంత్రంతో బండలు తొలగించి అలాగే వదిలివేశారు. కాలువను పూర్తిస్థాయిలో శుభ్రం చేయించకుండా అలాగే వదిలివేయడంతో ఆ కాలువలోకి తాగునీటి నీరు సైతం కలుస్తూ కలుషితమవుతోంది. తాగునీటి పైపులు దెబ్బతిని డ్రైనేజీలో కలుస్తున్నప్పటికీ వాటికి మరమ్మతులు చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అరకొరగా మరమ్మతులు చేపట్టి వదిలివేయడంతో హనుమాన్ సర్కిల్ నందు తీవ్ర అపరిశుభ్రత నెలకొన్నది. జయంతి వేడుకలు సమీపిస్తున్న వేళ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.




# ప్రశాంతంగా కౌన్సెలింగ్

**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 29:** అనంతపురంలోని డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో పారా మెడికల్ డిప్లమో కోర్సుల నందు విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్వ్యూలు జరిగినవి. అర్హులైన అభ్యర్థులకు 2025u2026 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పారామెడికల్ వైద్య కళాశాలలో రెండేళ్ల అనుబంధ మరియు ఆరోగ్య సంరక్షణ డిప్లమా కోర్సులలో వీరికి శిక్షణ ఉంటుంది, వివిధ పారామెడికల్ కోర్సులలో 150 సీట్లకు గాను 130 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు నవంబర్ 7 తేదీ నుండి దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది పూర్తి వివరాలకు పారామెడికల్ ప్రవేట్ కళాశాలల సీట్ల కోసం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు ,ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో సీట్ల భర్తీ కోసం ఐతే మెడికల్ కాలేజీ లో కానీ సంప్రదించాలని డి యం ఎచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి గారు కోరారు . ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఏ వో గిరిజా మనోహర్ రావు, సీనియర్ అసిస్టెంట్స్ అశోక్ కుమార్, రాజేష్, రంగనాథ్, కమలాకర్ రాజు, మల్లికార్జున, పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## దళితుల ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేయాలి

**పెద్దవడుగూరు, మేజర్ న్యూస్:** న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు రంగస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దవడుగూరులోని గంగమ్మ గుడి ఆవరణంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయిపై దాడికి పాల్పడిన మతోన్మాద న్యాయవాదిని అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటు, స్వతంత్ర భారతదేశంలో సీజేఐ పైన జరిగిన దాడిని దేశంలోని దళితుల మీద దాడిగానే భావిస్తున్నామని, దళితులు అత్యున్నత స్థానంలో ఉంటే ఓర్వలేని శక్తులు దేశంలో ఎక్కువవుతున్నాయని వాటిని ఖండించడానికి, ఇకపైన ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సుమోటగా తీసుకొని దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు పెద్దవడుగూరు నుండి ప్రతి గ్రామ%శీ% నుండి బస్సులను ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో జనం తరలివచ్చి హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఎం ఎస్ పి ప్రధాన కార్యదర్శి పెద్దలయ్య ఎంఎస్పి కార్యదర్శి సుధాకర్ లాలెప్ప వెంకటేశు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలే సమాజ భద్రతకు మూలస్తంభం

- అనంతలో సెమినార్
- జిల్లా ఎస్పీ జగదీష్




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ. జగదీష్ ఆదేశాల మేరకు, పోలీసుల త్యాగాలు అనే అంశంపై ఒక ప్రత్యేక సెమినార్ అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్‌లో అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేష్ ప్రధాన వక్తగా పాల్గొని పోలీసుల సేవలు, త్యాగాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. రాజేష్ మాట్లాడుతూ, "సమాజ భద్రతకు పునాది పోలీసులు. ప్రజలు పండుగలు, ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ, పోలీసులు మాత్రం తమ కుటుంబాలను వదిలి విధుల్లో నిబద్ధతతో ఉంటారు. వారు ఎదుర్కొనే ఒత్తిడి, ప్రమాదాలు ఎంతైనా సరే సమాజ శాంతి భద్రత కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు," అన్నారు. విధి నిర్వాహణలో పోలీసులు చూపుతున్న నిబద్ధత, సమాజంలో వారి త్యాగాల విలువలను విద్యార్థులకు చాటి చెప్పారు. ప్రజలు పోలీసులను గౌరవించాలి, వారి సేవలను గుర్తించాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు "పోలీసు సేవలకు గౌరవం ఇవ్వాలి , పోలీసుల త్యాగాలను మర్చిపోకూడదు" అనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐలు బాబ్‌జాన్, మగ్బుల్, రమేష్ నాయక్, పలు విద్యాసంస్థల విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కదరాంపల్లి టోల్గేట్ ప్రారంభం

**రూరల్ మేజర్ న్యూస్:** హడావుడిగా కదరంపల్లి టోల్గేట్ ప్రారంభించారు కర్ణాటక ప్రాంతం ఆనగల్ నుండి అనంతపురం లకు 544 జాతీయ రహదారి మంజూరు కావడంతో కదరంపల్లి వద్ద టోల్గేట్ నిర్వహించారు అయితే మార్గం అంతా 100% పూర్తి కాకపోయినా టోల్గేట్ వసూలు చేయడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జాతీయ రహదారి అక్కడక్కడ పూర్తి చేయకుండా రైల్వే బ్రిడ్జి ను పూర్తి చేయకుండానే సుంకం వసూలు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు సంబంధిత అధికారులు మాత్రం ఏమి సమాధానం చెప్పకుండా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

# టిపిఆర్ఓ కిష్టప్పకు ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న టౌన్ ప్రాజెక్టు కిష్టప్ప ప్రమోషన్ లో భాగంగా గ్రేడ్1 టౌన్ ప్రాజెక్టు అధికారిగా చిత్తూర్ కార్పొరేషన్ కి బదిలీ అయినారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బదిలీ సమావేశములో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం పురపాలక సంఘం మెప్మా విభాగంలో దాదాపుగా 3 సంవత్సరాల 6 నెలల టౌన్ ప్రాజెక్టు అధికారిగా క్రిష్టప్ప విధులు నిర్వహించి ఎనలేని సేవలు అందించారన్నారు. అదేవిధంగా గ్రేడ్1 టౌన్ ప్రాజెక్టు అధికారి గా చిత్తూర్ కార్పొరేషన్ కి వెళ్ళిన తర్వాత అక్కడ కూడా ఎటువంటి పక్షపాతం లేకుండా, ఆయు ఆరోగ్యాలతో విధులు నిర్వహించాలని కోరారు. అనంతరం కిష్టప్ప కి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ శ్రీ గంగులయ్య, హెచ్ వన్ 1 క్లర్కు రంగనాథ్, సీఓ లు తౌసిప్, నాగేంద్ర, వరలక్ష్మి, గంగరత్నమ్మ, సదానంద. నరసింహులు, డీఈవో ఇబ్రహీం, వెల్ఫేర్ సెక్రటరీలు, టిఎల్ఎఫ్ ఓబి లు మరియు ఆర్పీ లు పాల్గొన్నారు.

## షటిల్ జిల్లా స్థాయి పోటీలకు
# నాగార్జున స్కూల్ విద్యార్థి ఎంపిక

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ఎస్ మహమ్మద్ ఆఫ్రిద్ అండర్ 17 జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ నాగరత్నమ్మ తెలిపారు. విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ.. భవిష్య త్తులో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లో కూడా ప్రాతినిత్యం వహించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయి ఎంపిక కావడంపై కరస్పాండెంట్ తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



## అగళిలో శాస్త్రవేత్తల బృందం పర్యటన

**అగళి మేజర్ న్యూస్:** మొంథా తుఫాను నేపథ్యంలో అగళి మండలంలోని ఇనగలూరు పంచాయతీలో బుధవారం అనంతపురం జిల్లా వ్యవసాయ పరిశోధన స్థానం, రేకులకుంట శాస్త్రవేత్తలు భాస్కర్ రావు లక్ష్మణ్ లు రాగి, కంది, ఉలవ, పత్తి, వక్క కనకాంబరం, మొక్క జొన్న తదితర పంటలను పరిశీలించి రైతులు పంట పొలాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. వరి, పత్తి, కంది, రాగి, ఇతర పంటలు పండిస్తున్న రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు అధికంగా నిలువ ఉండకుండా చిన్న కాలువలు ఏర్పాటు చేసి వెంటనే నీరు తొలగించాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. పంటలకు తెగులు ఆశించకుండా ఒక ఎకరానికి ప్రొఫికొనజోల్ 25 ఈసి 200 ఎం ఎల్. లేదా హెక్సాకోనజోల్ 5 ఎస్పీ 400 ఎం ఎల్ మేర పిచికారి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పత్తి రైతులు వర్షం కురుస్తున్నప్పుడు పత్తి తీయరాదని, తర్వాత పత్తిని బాగా ఆరబెట్టిన తర్వాతే మార్కెట్ కు తరలించాలని సూచించారు. పత్తిలో కాయ కుళ్ళు తెగులుకు ప్రొప్తి కోనజోల్ 1 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పూత, కాయలు రాలితే నాఫ్తలిన్ యాసిటిక్ యాసిడ్ 0.25 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు మొంథా తుఫాన్ నుంచి పంటల ను కాపాడుకోవటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది. అందులో భాగంగా రాగి లో అగ్గి తెగులు ఉన్నదని గమనించి దానికోసం హేక్సకొనజోలు 450 మి.లి లేదా బావిస్టిన్ 200 గ్రా. ను 200 లీటర్ నీళ్లలో కలిపి పిచికారి చేయాలని చెప్పడం జరిగింది.అదేవిధంగా , కంది పంటలో కూడా కాయ తొలిచే పురుగు నివారణ కోసం క్లోరోపైరిపాస్ 20 ఈ సి 2.5 మి.లీ,లేదా స్పైనో సైడ్ 45 యస్.సి 0.3 మి.లీ లీటర్ నీటికి కలిపి వాడాలని అదే విధంగా అవసరాన్ని బట్టి, వాతావరణ సూచనలు, వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు రైతులు ఎరువులు వేయడం కానీ అదేవిధంగా మందులు పిచికారి చేయడం గాని చేయాలని రైతుల సేంద్రియ పద్ధతులు కూడా వాడాలని తద్వారా తక్కువ పెట్టబడితో తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడిన పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని ఎంజీఎం మైదానం నందు హిందూపురం తాలూకా సమితి సమావేశం తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు బండి ఆనంద్ రాజు మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, కోశాధికారి డి. బాబు మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం అన్ని ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని కొనియాడారు. కార్మిక వర్గానికి ఒక దిక్సూచిలా నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి 1920 సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో ఏర్పడిందని అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో మహత్తర పోరాటాలకు ఏఐటియుసి నాయకత్వం వహించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, ఏఐటీయూసీ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, ఇంజనీరింగ్ విభాగపు నాయకులు రంజాని, గంగాధర్, నేతాజీ, ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి నౌషాద్, ఉపాధ్యక్షుడు అన్సార్, షబ్బీర్, అంజి, రఫిక్, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాజు, సూపర్ ఏ కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు

## ఎంపికైన పాఠశాల విద్యార్థిని



**లేపాక్షి మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి మా అసెంబ్లీ కి హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండలం పులమితి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మేఘన ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా హిందూపురం ఎంఈఓ గంగన్న, లేపాక్షి ఎంఈఓ లు నాగరాజు నాయక్, కులాయప్పా లు అభినందించారు అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయుల అశ్వత్తనారాయణ, అనిత, బాబాదీన్ ఖాన్ లు విద్యార్థిని మేఘనాను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో కూడా సత్తా చాటాలని ఆకాంక్షించారు .



## నేటి నుంచి సబ్సిడీ పప్పు శనగ కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సబ్సిడీ పప్పు శనగ కోసం జిల్లా రైతులు నేటి నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి యూ. యూ. ఉమామహేశ్వరమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పప్పు శనగ కింట్వాలు పూర్తి ధర రూ.7,800 నిర్ణయించడం జరిగిందని, ఇందులో సబ్సిడీ మినహాయించి రైతులు కింట్వాలు కు రూ.5,850లు చెల్లించాల్సి ఉంటుందని, ప్రొఫెషన్ గా కావాల్సిన రైతులు నేటి నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.



## పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు కొరకు అనువైన ప్రదేశాలు ఎంపిక చేయడానికి బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఇందులో భాగంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్, ఆనంద విల్లాస్ వద్ద, టీ జంక్షన్, శిల్పారామం, చిత్రావతి బ్రిడ్జి మార్కెట్, కర్ణాట నాగేపల్లి, బైపాస్ ఫోర్ వే తదితర ప్రదేశాలలో పర్యటించి పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటుకు సాధ్యసాధ్యాలను పరిశీలించారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రదేశాల లెవెలింగ్, అక్కడి నుంచి వెళ్లడానికి అనువైన విధంగా రహదారులు ఉండాలని సూచించారు. వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

## గ్రామాలలో గొడవలు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఉండండి

### డీఎస్పీ రవిబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఇరువర్గాల దాడి చేసుకుని, అందులో భాగంగా అక్కమ్మ అనే మహిళకు తలకు తీవ్రంగా గాయమైంది. ఆమె ప్రస్తుతము అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ ఇరు వర్గాల గొడవ విషయమై డిఎస్పి రవిబాబు ఇరువర్గాలను కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఎలాంటి రాజకీయ పరిణామాలు లేవని, గ్రామాలలో ఎవరైనా సరే ప్రశాంత వాతావరణంలో తమ పనులు చేసుకుంటూ ఉండండి అని, గొడవలు చేసుకుని తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీలకతీతంగా గ్రామాలలో కలిసిమెలిసి ఉండాలని కొత్తూరు గ్రామ ప్రజలకు డి.ఎస్.పి రవిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ రెడ్డి తెలియజేశారు.

# రక్తదానం ప్రాణదానంగా నిలుస్తుంది

### ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి





**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రక్తదానం ప్రాణదానంగా నిలుస్తుంది అని ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు. పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో సందర్భంగా తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం రక్తదాన శిబిరం, వైద్య పరీక్షల కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఎస్పి మాట్లాడుతూ దేశ సమాజారక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసులను స్మరించుకున్నారు. ఇందులో భాగంగా ఈ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రక్తదానం చేయడంతో రోడ్డు ప్రమాదాలు, ఆపరేషన్లు, ప్రసావాలు, అత్యవసర ఆపదసమయాల్లో ప్రాణదానంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సైలు ధరణి బాబు, గౌస్, మరియు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిఐలు పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సిఐ శివ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో 119 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. అలాగే అల్ట్రాటెక్ వైద్యులు నిర్వహించిన వైద్య పరీక్షల్లో 50 మంది పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. అనంతరం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు, అల్ట్రాటెక్ వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో మాజి మంత్రి సాకే శైలజనాథ్



**నార్పల మేజర్ న్యూస్:** మాజి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ మాజి మంత్రివర్యులు సాకే శైలజనాథ్ నార్పల మండల పరిధిలోని గ్రామపంచాయతి కర్ణపుడికి, గడ్డంనాగేపల్లి, నడిమిదొడ్డి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజానాథ్ హయంలో పది సంవత్సరాల క్రితం వేసిన రోడ్డును కుడ మరమ్మతులే చేపించలేకపోతున్నటువంటి పరిస్థితుల్లో ఉందని తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వ విద్య వైద్యం పేదలకు అందుబాటులో ఉండాలని లక్ష్యంతో గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కొత్త మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ గొప్ప ఆశయానికి తూట్లు పొడిచి వైద్య కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తుందన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని వాటిని చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉచిత విద్యుత్ నుంచి అమ్మ ఒడి వరకు అన్నింటిని రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి వైఎస్ఆర్సిపి మద్దతుగా ఈ సంతకాల సేకరణలో పాల్గొనాలని ఆయన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎంపీపీ నాగేశ్వరరావు, జడ్పిటిసి వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ సర్పంచులు మాజీ సర్పంచులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓ.సి.లను ఏకంచేసి విప్లవం సృష్టిస్తాం..

### 31న ఓ.సి. విద్యార్థి యువగర్జనకు భారీగా తరలిరండి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఈ నెల 31న అనంతపురంలోని లలితకళా పరిషత్ లో జరుగబోయే ఓ.సి. విద్యార్థి యువగర్జన సభకు ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఓ.సి. విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రా జయవర్ధన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. అగ్రకులాలను ఏకంచేసి సమస్యల సాధన దిశగా ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఓ.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జి. కరుణాకర్ రెడ్డి హాజరవుతారన్నారు. అదే విధంగాజిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులను, వివిధ ఓ.సి. సంఘాల ప్రతినిధులు, బ్రాహ్మణ, కమ్మ, బలిజ, వైశ్య, రెడ్డి, క్షత్రియ, వెలమ తదితర ఓ.సి.కుల పెద్దలను ఆహ్వానించామని ఆయన తెలిపారు. ఓ.సి. విద్యార్థులకు విద్యా ఉ ద్యోగ రంగాలలో ప్రతిభవున్న అవకాశాలు దక్కడం లేదని ప్రభుత్వ ఉద్యోగాలు ఓ.సి. లకు 5 శాతం కూడా రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఓ.సి. విద్యార్థులకు చదువుకోవడానికి సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున ప్రతి మండలానికి ఓ.సి. సంక్షేమ హాస్టల్లను ఏర్పాటుచేయాలని, టెట్ పరీక్షలో ఓ.సి. అభ్యర్థులకు కటాఫ్ మార్కులు 90 నుండి 75 మార్కులకు తగ్గించాలని, జాతీయ స్థాయిలో ఓ.సి. కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని, ఓ.సి. అభ్యర్థులకు ఎస్.ఐ, గ్రూప్-1, గ్రూప్-2, కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే ఓ.సి. అభ్యర్థులందరికీ వయోపరిమితి పెంచాలని తదితర ప్రధానమైన డిమాండ్లపై సభలో చర్చిస్తామన్నారు. కావున ప్రతి ఓ.సి. బిడ్డ ఈ మహాగర్జనకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో నిరుపేద ఓ.సి.లను ఆదుకోకపోతే ఓ.సి.లను ఐక్యంచేసి విప్లవం సృష్టిస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ కోటి సంతకాల సేకరణ



**అమరాపురం మేజర్ న్యూస్ అక్టోబర్ 29:** మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామపంచాయతీ నందు వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసినమెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త వీర లక్కప్ప, రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు కాంతరాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోకనాథ్ ఆధ్వర్యంలో పంచాయతీ కన్వీనర్ సదానంద గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఈరలక్కప్ప మరియు హాలుకూరు కాంత రాజు లు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య, వైద్యం దూరం చేయాలని చూస్తున్నారన్నారు.ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి వీలు లేకుండా పోయిందన్నారు.ప్రైవేటీకరణ ద్వారాపేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని.కేవలం చంద్రబాబు నాయుడు బినామీలకు ఈ మెడికల్ కాలేజీలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలని చూస్తున్నట్లు మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు కానీ కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం 5వేల కోట్లు ఖర్చు ఖర్చు చేయరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న,మాజీ డైరెక్టర్ ఈరక్యతరాయప్ప, పంచాయతీ కమిటీ సభ్యులు, నారాయణప్ప, ఊదుగురు నాగరాజు,నిద్రగట్ట మంజునాథ్, చంద్రశేఖర్, రాఘవేంద్ర, మల్లికార్జున, యువరాజు, హనుమంతరాయ, విరక్యాతప్ప, రమేష్, పుట్టప్ప వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయసుతో సంబంధం లేకుండా బ్రెయిన్ స్ట్రోక్స్

**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 29:** వయసుతో సంబంధం లేకుండా ఇటీవల కాలంలో బ్రెయిన్ స్ట్రోక్ బాధితులు పెరుగుతున్నారు. ఈ బ్రెయిన్ స్ట్రోక్ లు వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అవగాహన ప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉంది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 29వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ దినోత్సవంగా నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను ప్రజలలో అవగాహన కల్పించుటకు ఉపయోగిస్తారు. ఈ సంత్సరం థీమ్ "స్ట్రోక్‌పై చర్యలు తీసుకోవడానికి అవగాహన మరియు ప్రాతినిధ్యాన్ని కలిపి ముందుకు తీసుకవెళ్దాం." పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోవడం వలన ప్రతి నిమిషం 1.9 మిలియన్ల నరాలు మెదడులో చనిపోతూ ఉంటాయి , దీని వలన రోగి యొక్క అవయవాలు అచేతనం కావడం జరుగుతుంది.



డాక్టర్. పి. కార్తీక్ రెడ్డి
కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్,
కిమ్స్ సవీర, అనంతపురం

**పక్షవాతం యొక్క లక్షణాలు, సులువుగా గుర్తించడం**

బి ఈ ఎఫ్ ,ఏ ,ఎస్, టి ( %BE FAST% ) అనే పదమును ఉపయోగిస్తారు. బి అనగా బ్యాలెన్స్ అంటే నడుస్తున్నప్పుడు అదుపుతప్పడం. ఈ అనగా ఐస్ అంటే చూపులో కలిగే లోపం. ఎఫ్ అనగా ఫేస్ అంటే మూతి వంకర పోవడం, ఏ అనగా ఆర్మ్స్ అనగా చేతులు మరియు కాళ్లు చచ్చుపడటం. ఎస్ అనగా స్పీచ్ అనగా మాట తడబాటు పడడం. టి అనగా టైమ్ అంటే సమయం యొక్క ప్రాముఖ్యత. పక్షవాతం వచ్చినప్పుడు వీటిలో ఏదో ఒక లక్షణం ఉన్నపాటున రావడం జరుగుతుంది. పక్షవాతంను త్వరితముగా గుర్తించడం అత్యంత ప్రాముఖ్యమైన విషయం. ఎందువల అనగా లిమొదటి 4.5 గంటలు చాలా ప్రాముఖ్యం, నూతన చికిత్సా విధానాలైన థ్రాంబోలైసిస్ లేదా థ్రాంబెక్టమీ ద్వారా మనిషి పూర్తిగా కొలుకోనుటకు అవకాశం ఉంటుంది. ఇందున మొదటి 3 గంటలలో థ్రాంబోలైసిస్ ద్వారా చికిత్స చేసినట్లైతే వ్యక్తి కొలుకునే అవకాశం ఎక్కువగా వుంటుంది. పక్షవాతం వచ్చిన వెంటనే పక్షవాతంకు వైద్యం అందించడానికి కావాల్సిన అన్ని సదుపాయాలు కలిగిన వైద్యశాల చేరుకోవడం అత్యంత ప్రాముఖ్యమైన విషయం. ఇలా చేయడం ద్వారామొదటి 4.5 గంటలలో ప్రాముఖ్యమైన సమయం వృథా కాకుండా వెంటనే చికిత్స చేయవచ్చు. తద్వారా రోగి తోందరగా కొలుకొనుటకు అవకాశం ఎక్కువగా ఉంటుంది.

పక్షవాతం బారిన పడకుండా ఉండుటకు కారకాలైన. బిపి, షుగర్, కొలెస్ట్రాల్ , ఉభయ కాయం, మరియూ మద్యపానం,ధూమ పానం వంటి అలవాట్లు ఉన్నవారు వైద్య పరవేక్షణలో ఉండడం, ప్రతి రోజు వ్యాయామం చేయడం, సరైన ఆహారం తీసుకోవటం వంటి అలవాట్లను అలవరుచుకోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు. ఈ ప్రపంచ పక్షవాత దినత్సవం రోజు విద్యావంతులైన ప్రజలు ఈ జబ్బు గురించి మరియు నూతన వైద్య విదానాలైన థ్రాంబోలైసిస్ మరియు థ్రాంబెక్టమి వంటివాటి గురించి అవగాహన కలిగి ప్రజలు సరియైన మార్గంలో నడిపించడం విద్యావంతులైన వారందరి కర్తవ్యం.

## ప్రభుత్వ నిర్ణయంతో పేదలకు వైద్యం దూరం

### వైకాపా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు నారాయణరెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** నిరంకుశంగా, ప్రజా భిష్టానికి వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా, ప్రజల మద్దతు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు వైకాపా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు ఇందుకూరు నారాయణరెడ్డి తెలిపారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని, నిరుపేద రోగులకు వైద్య సేవలు భారంగా మారుతాయన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాన్ని అడ్డు కొనడానికి, నిరుపేదలకు ప్రభుత్వ వైద్య సాయం, వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో వైకాపా అధ్యక్షులు జగన్మో హన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగాను, ధర్మవరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సూచనల మేరకు మండల వ్యాప్తంగా ను సంతకాల సేకరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ మహిళా అధ్యక్షులు కదిరిసాని జయమ్మ, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, ముదిగుబ్బ పంచాయతీ ఉప సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి, గోగుల మనో హర్, లక్ష్మీదేవి, బీసీ సెల్ శ్రీనివాసులు, వైకాపా సోషల్ మీడియా వింగ్ సాకే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయశాస్త్రవేత్తల క్షేత్ర పర్యటన

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీకటిమాని పల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన నిర్వహించారు. కదిరి ప్రధాన శాస్త్రవేత్త భాస్కర్ రెడ్డి, ఏడీఏ సనావుల్లా మొక్క జొన్న, కంది, టమోటా పంటలు పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకం వలన పెట్టుబడి తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. మొక్క జొన్నలో అట్రాజిన్ హెర్బిసైడ్, కత్తెర పురుగుల నివారణకు ఎమామెక్టిన్ బెనోజోటో వాడాలని సూచించారు. కందిలో మోసేక్ వైరస్ సోకిన మొక్కలు తీయడం, నత్తల నివారణ కు కాపర్ సల్ఫేట్ ద్రావణం లేదా ఉప్పునీరు ఉపయోగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో భారతి, ఏఈఓ కవిత, వీవీ ఏ సాయి ప్రీతీ, రైతులు కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్టల్లో ట్రంకు పెట్టెలు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలి

### బిసి హాస్టల్ డిడి రాజేందర్ రెడ్డి కి విద్యార్థి సంఘాల నాయకులు వినతి

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం లో బీసీ హాస్టల్ లలో ట్రంకు పెట్టెలు, ఇతర సామాగ్రిని అమ్ముకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీసీ హాస్టల్స్ మీటింగ్ రాజేందర్ రెడ్డి కి పిడిఎస్ యూ, వైఎస్ఆర్ ఎస్ యు, ఏఐఎస్బి విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. విద్యార్థి సంఘం నాయకులు కదిరిష్, బాబావలి, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బీసీ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని దానితోపాటు చిలమత్తూరు మండలం లో ఉన్న ప్రభుత్వ వసతి గృహంలో అనుమతులు లేకుండా సామాగ్రిని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. హిందూపురం డివిజన్ వ్యాప్తంగా హాస్టల్స్ లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, చాలా హాస్టల్స్ లో మరుగుదొడ్లు సరిగా లేవని, వాటిని మరమ్మత్తు చేయిం చాలని, హాస్టల్ లో గదులకు తలుపులు సరిగా లేవని, కిటికీలకు మెస్సులు కూడా లేవని వాటి వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు.



## లోటస్ జిమ్ 8వ వార్షికోత్సవం

### వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న లోటస్ జిమ్ 8వ వార్షికోత్సవ వేడుకలు నిర్వాహకులు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా.. ముఖ్య అతిథిగా కదిరి నియోజక వర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎనిమిదవ వార్షికోత్సవంలో అడుగుపెడుతున్న సందర్భంగా లోటస్ జిమ్ నిర్వాహకులు రమేష్, సిబ్బంది, జిమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపకపోతే అనారోగ్యం పాలవుతారు. తప్పకుండా రోజూ ఒక గంట సమయం కేటాయించుకుని వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం లోటస్ జిమ్ లో నూతన అధునాతనమైన పరికరాల ను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు.తదనంతరం ఎమ్మెల్యే కందికుంట చే కేక్ కట్ చేయించడంతో పాటు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వాసులు పాల్గొన్నారు.



## పాపంపేట ప్రజల ఇళ్ల స్థలాల కబ్జాపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలి - సిపిఐ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం శివారులోని పాపంపేట ప్రజల భూములను కబ్జా కొరుల నుండి కాపాడాలని కోరుతూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని కళ్యాణ దుర్గం రోడ్డు నుండి పాపంపేట ప్రాతంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం పంచుతూ మైక్ లో ప్రచారం చేశారు.ఈ సందర్బంగా సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ.. గత కొన్ని నెలల నుండి శ్రీరాములు, వెంకట్ చౌదరి పేర్ల మీద రెవిన్యూ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇచ్చి వీలువైన భూములను కాసులకు కక్కుర్తి పడి ప్రజల భూములను కబ్జా దారులకు అండగా నిలిచారానారని,అడ్డుగోలుగా జి.పి. ఏ చేసిన జిల్లా రిజిస్టార్, సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలో కివచ్చిన తర్వాత అనంతపురం,రాప్తాడు నియోజకవర్గంలో ప్రజలకు సంబందించిన ఆస్తులను అధికారం అడ్డు పెట్టుకొని దోచుకోవాలని చూస్తూ నరని ఆరోపించారు.పాపం పేట భూబాధితులతో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ నెల 31వతేదిన జొన్న ఐరన్ మార్ట్ వద్ద సమావేశం, ముఖాముఖి నిర్వహిస్తారని బాధితులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు సి.లింగమయ్య,బి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సంతోష్ జిల్లా సమితి సభ్యులు అలిపీరా, ఎలుట్ల నారాయణస్వామి,జె. రామాంజినేయులు, జయలక్ష్మి,వరలక్ష్మి, సుందర్ రాజు, ఆచారి, పాపంపేట భూ పరిరక్షణ సమితి నాయకులు వేలూరు అశోక్, ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పాపంపేట బాధితులకు అండగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ

### 31న ముఖాముఖి కార్యక్రమానికి తరలి రావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో పంచాయతీలో నివాసం ఉంటున్న ప్రజలందరికీ సిపిఐ జాతీయ కే .రామకృష్ణ అండగా నిలుస్తారని, కబ్జాదారులకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిపిఐ ముందుంటుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పి మల్లికార్జున పేర్కొన్నారు. ఈనెల 31న సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పాపంపేటలో బాధితులతో సాయంత్రం నాలుగు గంటలకు ముఖాముఖి, బహిరంగ సభ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం పాపంపేట పంచాయతీలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. భూములను కొనుగోలు చేసి. ఇల్లు కట్టుకున్న పేద మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులను భూ కబ్జాదారులు అక్రమ జిపిఎలు చేసుకొని.. బోర్డులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, బాధితులకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి రామకృష్ణ , రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్, రూరల్ మండల కార్యదర్శి జి నరేష్, సహాయ కార్యదర్శి జ, దుర్గ ప్రసాద్, రాప్తాడు నియోజకవర్గ ఏఐవైఎఫ్ కార్యదర్శి ఏ ధనుంజయ , సిపిఐ నాయకులు తిరుపాల్ నాయక్, గోవింద్ ,అక్కులన్న, నరసింహులు, నారాయణస్వామి, రాజు, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చదివిన పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.1,60,000 వితరణ





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కోనంపల్లి గ్రామం నందు పాఠశాల పూర్వ విద్యార్థులు గూడూరు నరసింహప్ప కుమారులు గూడూరు హరికృష్ణ యాదవ్, గూడూరు శరత్ (50%విరాళం) మరియు ఏ జీ .శ్రీనివాస రెడ్డి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీలమ్మ మరియు వారి కుమారుడు అనిల్ (50%విరాళం) అనంతపురం నివాసస్తులు, కోనంపల్లి పాఠశాల ఆరుబయట ముందు భాగంలో సుమారు రూ. 1,60,000లు (ఒక లక్ష అరవై వేల రూపాయలు) వరండా పైకప్పు నిర్మించుటకు గాను విరాళం ప్రకటించడం జరిగింది. వరండా పైకప్పు నిర్మాణంలో భాగంగా గూడూరు హరికృష్ణ యాదవ్ కుటుంబం మొదటి విడతగా 50 వేల రూపాయలు, ఏ జీ ఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీలమ్మ మొదటి విడతగా 70 వేల రూపాయలు కోనంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందానికి చెక్కు రూపంలో అందజేయడం జరిగింది. వరండా నిర్మాణమునకు అయ్యే మిగిలిన ఖర్చు పని ప్రారంభం ముందుగానే చెల్లిస్తామని దాతలు తెలియజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పాఠశాల ఆరుబయట వరండా నిర్మాణానికి విరాళం ప్రకటించిన దాతలకు కోనంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాయక్ ఉపాధ్యాయలు సూర్యనారాయణ, వజీర్ భాష, సాయి ప్రసాద్, శివకుమార్, బ్రహ్మానందరెడ్డి, సరస్వతి, చంద్రకళ, జయశ్రీ ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అభినందనీయం, ఆదర్శనీయం అని ఉపాధ్యాయ బృందం కొనియాడడం జరిగింది.

## కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్‌లో పశువుల సంత

### మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పశువులు, గొర్రెలు క్రయవిక్రయాల కోసం కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ లో ఈ నెల 31, శుక్రవారం నుండి ఏర్పాట్లు చేస్తున్నామని మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్ తెలిపారు. బుధవారం మార్కెట్ యార్డ్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాల కిందట ఇక్కడ పశువుల సంత జరిగేదని అయితే కాల క్రమంలో అది కనుమరుగైందని గుర్తు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం రైతులు, వ్యాపారుల నుండి ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి సమస్యలు రావడంతో మార్కెట్ యార్డ్ లో పశువులు, గొర్రెల సంత ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ నెల 31న శుక్రవారం ఉదయం 7గంటల నుండి క్రయవిక్రయాలు మొదలవుతాయని ఇందుకు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. శుక్రవారం గొర్రెల సంత, శనివారం పశువుల సంత ఉంటుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. పావగడ, అనంతపురం, ఉరవకొండ తదితర ప్రాంతాలకు వెళ్లి ఇక్కడి రైతులు పశువులు, గొర్రెలు అమ్ముకోవాలని రవాణా ఖర్చులు తడిసి మోపెదవుతున్న నేపధ్యంలో స్థానికంగానే మార్కెట్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. బెంగళూరు, హైదరాబాద్ నుంచి వ్యాపారస్తులు రప్పించడానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. పశువులు, గొర్రెల కోసం నీటి తొట్టెలు అందుబాటులో ఉంచామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర్ యాదవ్, ఇంచార్జ్ కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్వైజర్ కేశవకుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ కోసం పచ్చని చెట్టునే కొట్టేసిన గుత్తేదారులు





## సమాచారం ఇవ్వకుండా పంటనిచ్చే చింతచెట్టును కొట్టేశారని రైతు ఆవేదన

కుందుర్పి, మేజర్ న్యూస్ : విద్యుత్తు లైనుకు అడ్డంగా చింతకొమ్మలు ఉన్నాయని రైతు పొలంలో కాపు కాసే చింత చెట్టుకొమ్మలను రైతుకు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ లైన్ గుత్తిందారు కొట్టేసిన సంఘటన శనివారం కుందుర్పి మండలంలో చోటుచేసుకుంది. ప్రజా అవసరాల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలకు సైతం 24 గంటలు విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో అన్ని ప్రాంతాలలోనూ నూతన లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని నిజవల్లి గ్రామంలో విద్యుత్తు లైన్ ఏర్పాటుకు అడ్డంగా ఉందని విద్యుత్ లైన్ కాంట్రాక్టర్ అదే గ్రామానికి చెందిన గొల్లమహాలింగప్ప పొలంలో చక్కగా మంచికాపు కాసే ఓపెద్ద చింతచెట్టు సగం కొమ్ములను కొట్టివేశారు. సాయంకాలం రైతు పొలంలోకి వెళ్లి చూడగా చింత చెట్టు కొమ్మలన్నీ కొట్టివేశారు. ఏమిటని ఆరతీసే విద్యుత్ లైన్ కు అడ్డంగా ఉందని తొలగించినట్లు తెలుసుకున్నాడు. విద్యుత్తు లైనుకు ఎక్కడైనా సమస్య ఏర్పడితే సంబంధిత రైతులకు కూర్చోబెట్టుకొని నచ్చచెప్పి అవసరమైన మేరకు చింత కొమ్మలు కొట్టాల్సిన గుత్తిందారు కనీసం రైతుకు సమాచారం ఇవ్వకుండా చింతకొమ్మలు కొట్టడం ఏంటని గ్రామప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే పంటల పండక ఇబ్బంది పడుతున్న రైతులకు చింతా, మామిడి లాంటి చెట్లు వారిబతుకు జీవనానికి అండగా ఉంటే అలాంటి చింత చెట్టు విషయంలో కనీసం రైతులు సంప్రదించకుండా విద్యుత్ కాంట్రాక్టర్ కొమ్మలు కొట్టేయడం ఏమిటని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని తనకు న్యాయం జరిగేలా చూడాలంటూ మేజర్ న్యూస్ తో రైతు మహాలింగప్ప వాపోయాడు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని రైతు మహాలింగకు న్యాయం చేసి మిగతా ఎక్కడైనా రైతు పొలాల్లో చెట్లు కొట్టేయాల్సిన పరిస్థితి వస్తే సంబంధిత రైతులతో మాట్లాడి వారి అంగీకారం మేరకు చెట్లను కొట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజ్యాంగంపై నిర్వహించిన పోటీలలో ఎర్రగుంట విద్యార్థి హేమలతకి మొదటి బహుమతి



కనేకల్లు, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం మీద రాయదుర్గంలో నిర్వహించినటువంటి పోటీలలో కనేకల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యర్రగుంట విద్యార్థిని హేమలత మొదటి బహుమతి గెలుపొందింది. రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని ఇలాంటి పోటీల వలన విద్యార్థులకు మన రాజ్యాంగం పై అవగాహన లభిస్తుందని రాయదుర్గం ఎంఈఓ కొనియాడారు. ఈ పోటీలో రాయదుర్గం ఎంఈఓ వెంకట రమేష్ కనేకల్లు ఎంఈఓ భవాని శంకర్ డి హిరేహల్లు ఎంఈఓ సనోవర్ భాష కనేకల్లు ఎంఈఓ లక్ష్మన్న ఎంఈఓ, సోమశేఖర్ గుమ్మగట్ట, వేణుగోపాల్ ఎంఈఓ డి హీరేహాళ్ షరీఫ్ ఎంఈఓ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయదుర్గం హెడ్మిస్టర్ జయప్రద పాఠశాల సిబ్బంది ఇతర మండలాల నుంచి వచ్చిన హెచ్ఎంలు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. కమిటీ సభ్యులైన పి రఘురాం, అబ్దుల్ సాంసంగ్ హేమలత మరి ఇతర ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు గా ఉండి రాజ్యాంగంపై పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను నిర్వహించడంలో రాయదుర్గం ఎంఈఓ 2 వెంకట రమేష్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కనేకల్ ఎంఈఓ భవాని శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగంపై నిర్వహించిన పోటీలలో కనేకల్ మండలం ఎర్రగుంట పాఠశాలకు చెందిన హేమలత ప్రథమం బహుమతి దక్కడంపై ఆయన ఆనందం వ్యక్తపరిచారు. రాజ్యాంగంపై విద్యార్థులకు పోటీ నిర్వహించడం వలన రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందన్నారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల మేధో శక్తిని తెలివితేటలని బయటపెడుతుంది అని అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన వేడుకలు



పామిడి, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నాగబాబు జన్మదిన సందర్భంగా పామిడి పట్టణంలో పంచముఖ ఆంజనేయ స్వామి గుడి దగ్గర బుధవారం జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన తర్వాత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మెగాస్టార్ కుటుంబంలో కీలకమైన వ్యక్తి ప్రజారాజ్యంలో పార్టీలో క కష్టపడి పనిచేసే కష్టాన్ని వృధా చేసినామని ఏమాత్రం అధైర్య పడకుండా అభిమానుల కోసం రాష్ట్ర ప్రజల కోసం తన తమ్ముడు జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ స్థాపించినటువంటి జనసేన పార్టీలో నిరంతరం కష్టపడి పని చేస్తూ పార్టీని అన్ని విధాల అందరిలో పార్టీని నిలబెట్టిన నాయకుడు ఎమ్మెల్సీ నాగబాబు కృషి ఎంతగానో ఉన్నది ఇలాంటి నాయకుడు పార్టీ కోసం పనిచేసిన తీరు మరువలేదని నాగబాబు సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, జమీర్, ఖాజా, షేక్షావలి, కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్, లాలు, ఆటో సిద్ధ, సూర్య, రవి, లక్ష్మణ్, రాజశేఖర్ సూర్య, రాజు, రామంజి, నాగరాజు, చిన్న అశోక్, మాబు, లక్ష్మణ్, సన్నా, ఉదయ్, అనిల్, తిరుమల, రామంజి, మహేంద్ర, లాలు, హుసేని, జనసేన పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని 15, 16 వ వార్డులలో పర్యటించిన తలారి రంగయ్య



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీలోని 15, 16వ వార్డులలో మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పర్యటించారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, వైసీపీ సీనియర్ నాయకులు గణేష్, టౌన్, రూరల్ కన్వీనర్లు ఐ సుధీర్, గోళ్ళ సూరి, శెట్టూరు, బ్రహ్మసముద్రం కన్వీనర్లు ఎం ఎస్ హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పి హనుమంతరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు తలారి చరణ్, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి, జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి యర్రంపల్లి కృష్ణమూర్తి, యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి రామాంజినేయులు యాదవ్, వాణిజ్య విభాగం కార్యదర్శి బోరంపల్లి రామిరెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ దొడ్ల తిప్పేస్వామి, విద్యార్థి విభాగం నాయకులు షేక్షావలి, అజయ్, మైనారిటీ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్ నివారణ సాధ్యం






**క్యాన్సర్ స్క్రీనింగ్, టొబాకో ఫ్రీ క్యాంపెనింగ్‌లో డాక్టర్ నారాయణస్వామి**

**సింగనమల పీసీ ఇంచార్జ్,మేజర్ న్యూస్:** ప్రస్తుత ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్ వ్యాధి నివారణ కేవలం ముందస్తు జాగ్రత్తలలో భాగంగా స్క్రీనింగ్ తోనే సాధ్యమవుతుందని డాక్టర్ నారాయణస్వామి తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ 4. టొబాకో ఫ్రీ యూత్ క్యాంపియన్ 3.సందర్భంగా బుధవారం కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రేకులకుంట గ్రామము లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నందు డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేమున్నా మని మీకేం కాదన్న నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసంక్రమిత వ్యాధుల నోడల్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ.. క్యాన్సర్లు వివిధ మార్గాల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ప్రధానంగా రొమ్ము కాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్లు అత్యధికంగా వ్యాపిస్తాయన్నారు. వీటిని ప్రాథమిక దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయమవుతాయన్నారు. ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. డాక్టర్ ఇందిర మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు పైబడిన పౌరులందరూ తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు, పొగాకు ఉత్పత్తుల, సిగరేటు, బీడీ గుట్కా కైని, జర్దా వంటి వాడకం వలన నోటి క్యాన్సర్ కు గురి కావద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఇందిరా ప్రియదర్శిని, జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, ఫ్లోరోసిస్ కిషోర్, రామహారిక సి హెచ్ ఓ , ఎం. దివ్యా ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మో ట్రాఫిక్...

**టౌన్ ను తలపిస్తున్న కుందుర్పి ట్రాఫిక్**

**పట్టించుకోని పోలీసులు... ఇబ్బందుల్లో ప్రజలు**




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా నిత్యంప్రజలతో రద్దీగా ఉండే బ్యాంక్ సర్కిల్ ప్రాంతంలో పట్టణాలను తలపించే రీతిలో ట్రాఫిక్ ఉంటుంది. దానిని కంట్రోల్ చేయాల్సిన పోలీసులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనివల్ల అటు వాహనాదారులకు ఇటు పాదాచార్లకు ట్రాఫిక్ తో ఇబ్బందిగా మారింది. వివిధ సమస్యలపై మండల నలుమూలలు నుండి మండల కేంద్రానికివచ్చే ప్రజలకు కేంద్రంగా మారిన బ్యాంక్ సర్కిల్ వద్ద ప్రధాన వ్యాపార సముదాయాలతో పాటు బ్యాంక్, పలు ప్రధాన అధికార కార్యాలయాలకు వెళ్లే కూడలి బ్యాంక్ సర్కిల్ కావడంతో నిత్యం ఆప్రాంతం జనంతో కిటకిటలాడుతుంది. ప్రధానంగా బ్యాంకు పనిమీదా వచ్చేప్రజలు రోడ్డుకి ఇరువైపులా ద్విచక్ర వాహనాలు వదలడంతో ఎదురెదురుగా బస్సులు వచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్య తీవ్రతరంగా మారుతుంది. ప్రధానంగా సాయంకాలం సమయంలో పిల్లలకు స్కూల్ వదిలిన సమయంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతుంది. వారపు సంత జరిగే గురువారం మార్కెట్ వద్ద నుండి బ్యాంక్ సర్కిల్ వరకు ట్రాఫిక్ తీవ్రతంగా ఉంటుంది. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతూ ట్రాఫిక్ క్లియర్ చేయాల్సిన పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారానే విమర్శలు ఉన్నాయి. అనేక సార్లు ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేసేందుకు సాయంకాలం ఓ కానిస్టేబుల్ ఏర్పాటు చేయాలని పలుసార్లు పత్రికల ద్వారా డిఎస్పి రవిబాబు దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ ట్రాఫిక్ విషయంలో పోలీసుల ధోరణి మారలేదు. నిత్యం పలు వస్తువులతో వెళ్లే లారీల డ్రైవర్లు ఇచ్చే నగదు పైన ఉన్న దృష్టి ట్రాఫిక్ పైన లేకపోవడం ఏమిటని అనేక మంది ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ట్రైన్ ఎస్సై విధులలో చేరడంతో వాహనదారుల నుండి స్థానిక పోలీసులు లెక్కలు వసూలు చేసే ప్రక్రియకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పెట్టారని మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా పోలీసు ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమయంలో సమస్య తలెత్తకుండా ఓ పోలీస్ అధికారిని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అట్టహాసంగా నాగబాబు జన్మదిన వేడుకలు..



**శాంతి థియేటర్లో అంబరాన్ని అంటిన సంబరాలు..**

**కేక్ కట్ చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి సి వరుణ్, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భవాని రవికుమార్..**

**ఉత్సాహంగా పాల్గొన్న మెగా అభిమానులు.. జనసైనికులు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** మెగా బ్రదర్.. జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బుధవారం సాయంత్రం అనంతపురం శాంతి థియేటర్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ హాజరై కేక్ కట్ చేసి, మెగా అభిమానులు జనసైనికులకు పంచిపెట్టారు. మెగా అభిమానులకు, జన సైనికులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మార్గ నిర్దేశం చేస్తూ అందరివాడుగా పేరు తెచ్చుకున్న నాగబాబు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు అంగడి చలపతి, రామ్ చరణ్ ఫాన్స్ అధ్యక్షుడు హుస్సేన్, వీర మహిళలు అనసూయ, శైలజ, శరణ్య, మంజుల, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో మురికి కాలువలను శుభ్రపరచిన స్వచ్ఛభారత్ కార్మికులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీ రామేశ్వరాలయం దగ్గర మెయిన్ రోడ్ లో మురికి కాలువల్లో మురికి పేరుకపోవడంతో అపరిశుభ్రంగా ఉండటంతో మురికి కాలువలను టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున దగ్గర ఉండి మురికి కాలువలను స్వచ్ఛభారత్ కార్మికులతో మురికి కాలువలో అడ్డం పడిన చెత్తాచెదారం బయటకు తీయించి, మురికి నీరు సక్రమంగా పోయే విధంగా పనిచేయించారు. బెలుగుప్ప గ్రామంలో మురికి కాలువలను స్వచ్ఛభారత్ కార్మికులతో ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటానని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున తెలిపారు.

## భగవద్గీత పై నోటి దురుసుతో మాట్లాడిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్షమాపణ చెప్పాలి

**టీటీడీ బోర్డు సభ్యునిగా తొలగించాలి**

**కనేకల్ విశ్వహిందూ పరిషత్ డిమాండ్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మడకశిర లో జరిగిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు భగవద్గీతను ఉద్దేశించి ప్రసంగిస్తూ భగవద్గీత మన బతుకులు బాగు చేయదు అంటూ హేళనగా ప్రసంగించడం విశ్వహిందు పరిషత్ కనేకల్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ హిందూ గ్రంథమైన భగవద్గీతను గౌరవించని సదిరి ఎమ్మెల్యే ని తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు మెంబర్ గా కూడా ఈ ఎమ్మెల్యే ని బర్తరఫ్ చేసి యావత్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పవలసిందిగా వారు డిమాండ్ చేశారు. హిందూ ఓటు బ్యాంకుతో గెలిచి హిందూ ధార్మిక సంస్థల్లో మెంబర్ గా ఉంటూ హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడడం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలకు ఎంతో బాధాకరమైన విషయం అన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతినేలుగా ఎవరైనా సరే మాట్లాడితే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు సభ్య సమాజం తలదించుకొనేలా మాట్లాడిన ఎమ్మెస్ రాజు నీ వెంటనే టిటిడి బోర్డు సభ్యునిగా తొలగించాలని వారి డిమాండ్ చేశారు. హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన నాయకులు హిందూ సమాజానికి ప్రసిద్ధ గ్రంథముగా పూజిస్తున్న భగవద్గీతను అవమానించడం వ్యతిరేకిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డోన్. రవిచంద్ర, కార్యదర్శి బారిక నాగరాజు, బజరంగ్దళ్ సంయోజక్ రాచర్ల రమేష్, కోశాధికారి కురువ మణికంఠ, బజరంగ్దళ్ కార్యకర్త పంచాంగం అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ఇంటర్వ్యూలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జె.ఎన్.టి.యూ. అనంతపురము విశ్వవిద్యాలయం లో బుధవారం కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య అధ్యక్షతన వివిధ విభాగాల అధ్యాపకులకు పదోన్నతికై కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీం క్రింద ఇంటర్వ్యూలను గవర్నర్ నామినిగా వివిధ బోర్డ్ అఫ్ మెంబర్స్ చైర్మేన్లు, వివిధ అనుభవజ్ఞులైన ఆచార్యుల చేత ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలు ఈసీఈ, విభాగం అధ్యాపకులకు సి ఎస్ ఈ విభాగం, కెమికల్ విభాగం, మ్యాథ్ మ్యాటిక్స్ విభాగం మరియు కెమిస్ట్రీ విభాగం అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, డి ఏ పి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ ఉన్నారు. ఇంటర్వ్యూల ప్యానల్స్ మెంబర్లు పాల్గొన్నారు.